## ప్రజాప్రతినిధుల దర్శనాలపై ఆంక్షలు ఉండాలి

తిరుమల,ఏప్రిల్16: తిరుమల శ్రీవారిని సామాన్యులు మాత్రమే దర్శించుకునేలా ఆంక్షలు విధించాలని భక్తులుకోరుతున్నారు. రద్దీ ఉన్న సమయాల్లోనూ విఐపిలు రావడం వల్ల తీవ్రిబ్బందులు కలుగుతున్నాయని, సామాన్యులకు దర్శనం కలగడం లేదన్నరు. భక్తులు తమ ఆపదల మొక్కులు తీర్చుకోవడానికి వస్తారని అలాంటి సమయంలో ఆంక్షలు విధించడం సరికాదన్నారు. అయినా దేవుడికి భక్తుడికి మధ్య అధికారుల పెత్తనం ఏంటని భక్తులు ప్రశ్నిస్తున్నారు. తిరుమలలో ముందు భక్తులకు సత్వర దర్శనం కలిగేలా విఐపిలను నియంత్రించాలని అన్నారు. ఆ నిబంధనేదో ముందు ప్రజాప్రతినిధులకు విధించాలని అంటున్నారు. తిరుమల ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పుణ్యక్షేత్రం. కావడంతో దేశ విదేశాల నుంచి భక్తులు శ్రీవారిని దర్శించుకుంటారు. ప్రశాంతతకు మారుపేరు తిరుమల.. అయితే పెత్తనం చెలాయించాలను కోవడం సరికాదు. ఇకపోతే ఇటీవల ఇక్కడ అన్యమత ప్రచారాలు, మద్యం, మాంసం తదితర విషయాల్లో కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :53 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేదీ: బుధవారం 17-04-2024 | పేజీలు:4 వెల: 2.00


# శ్రీరామనవమికి భద్రాద్రి ముస్తాబు...



భద్రాచలం:భద్రాచలంలో శ్రీ సీతారాముల కల్యాణానికి శ్రీరామ దివ్య క్షేత్రం ముస్తాబవుతోంది. శ్రీరామనవమికి అన్ని ఏర్పాట్లు చేశారు. సీతారాముల కల్యాణం జరగనుంది. అయితే శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా ఇవాళ ఎదురుకోలు ఉత్సవాన్ని పండితులు నిర్వహిస్తున్నారు. 17న జరిగే శ్రీ రామనవమి కోసం వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో రూ. 3కోట్ల వ్యయంతో ఏర్పాట్లు చేస్తున్నారు. భద్రాచలంలో సీతారాముల కల్యాణం నేపథ్యంలో ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. రామాలయ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. శ్రీ సీతారాముల కల్యాణం జరిగే మిథిలా కళ్యాణ మంటపాన్ని సుందరంగా అలంకరిస్తున్నారు.

ఎదురుకోలు వేడుక

భద్రాద్రిలోని రామాలయం ఉత్తర ద్వారం వద్ద ఈ ఎదురుకోలు ఉత్సవాన్ని నిర్వహించనున్నారు. రేపు మిథిలా స్టేడియంలో సీతారామ కల్యాణం జరగనుంది. రేపు సీతారామ కల్యాణం%ొ% సీతారామ కల్యాణం సందర్భంగా పెద్దయెత్తున భక్తులు భద్రాద్రికి చేరుకుంటున్నారు. ముందుగా టిక్కెట్లు బుక్ చేసుకున్న వాళు ఇప్పటికే భద్రాద్రి బాట పట్టారు. భద్రాచలంలోని అన్ని వసతి గృహాలు బుక్ అయి పోయాయి. సీతారామలు కల్యాణాన్ని తిలకించేందుకు ఎక్కువ మంది భక్తులు వస్తుండటంతో అందుకు తగిన ఏర్పాట్లను ఆలయ అధికారులు చేస్తున్నారు. ఎండ వేడిమి ఎక్కువగా ఉండటం, వడగాల్పులు వీస్తుండటంతో అందుకు తగినట్లు చర్యలు ఆలయ అధికారులు తీసుకున్నారు. స్వామి వారి కల్యాణాన్ని తిలకించేందుకు దేశ నలుమూలల నుంచి వచ్చే ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధుల కోసం ప్రత్యేక సెక్టార్లను ఏర్పాటు చేస్తున్నారు. ఎన్నికల కోడ్ ఉండటంతో ఈ సారి స్వామి వారి కల్యాణానికి ముఖ్యమంత్రి వచ్చే వీలు లేనట్లు తెలుస్తోంది.

రూ.3 కోట్ల వ్యయం..

దేవాదాయ శాఖ రూ.2.88కోట్లు, గ్రామ పంచాయతీ రూ. 26 లక్షలు, ఆర్ అండ్ బీ, ఆర్ డబ్ల్యూఎస్, వివిధ ప్రభుత్వ శాఖల నుంచి మొత్తం రూ.3 కోట్లకు పైగా నిధులతో చేపట్టిన ఏర్పాట్లు పూర్తి కావచ్చాయి. స్వామి వారి కళ్యాణానికి మరో రోజు మాత్రమే గడువు ఉండటంతో యుద్ధ ప్రాతి పదికన ఏర్పాట్లు పూర్తి చేసేందుకు అధికార యంత్రాంగమంతా ఏర్పాట్లలో తలమునకలై ఉన్నారు. రాములోరి కళ్యాణానికి దేశ నలు మూలల నుంచి లక్ష మందికిపైగా భక్తులు వస్తారనే అంచనాతో జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది.

అన్ని ఏర్పాట్లు పూర్తి

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లను అధికారులు చేపడుతున్నారు. ఇప్పటికే రామాలయ ప్రాంగణానికి రంగులు దిద్ది సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. విద్యుత్ అలంకరణలతో రామాలయ ప్రాంగణమంతా శోభాయమానంగా వెలుగొందుతోంది. సీతారాముల కళ్యాణం జరిగే మిథిలా కళ్యాణ మంటపానికి తుది మెరుగులు దిద్దుతున్నారు. కళ్యాణం వీక్షించేందుకు కళ్యాణ మంటపంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, భక్తులకు ప్రత్యేక సెక్టార్లను ఏర్పాట్లు చేశారు. కళ్యాణం వీక్షించే భక్తులు ఇబ్బందులకు గురి కాకుండా సెక్టార్లలో సీతారాముల కళ్యాణానికి వచ్చే భక్తులకు అందించేందుకు దేవస్థానం అధికారులు 250 క్వింటాళ్లతో రెండున్నర లక్షల ముత్యాల తలంబ్రాల ప్యాకెట్లను సిద్ధం చేస్తున్నారు. ఇక, వాహనాల పార్కింగ్ కోసం 8 చోట్ల పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. 256 మరుగుదొడ్లను 14చోట్ల ఏర్పాటు చేశారు. పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా భద్రాచలం పట్టణాన్ని 15జోన్లుగా విభజించి 300 మంది సిబ్బందితో పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.

ప్రత్యేక కౌంటర్లు

స్వామి వారి కళ్యాణ క్రతువు పూర్తయిన వెంటనే దేవస్థానం అధికారులు ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో వీటిని భక్తులకు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. తలంబ్రాల ప్యాకింగ్ కు సంబంధించిన ప్రక్రియ కొనసాగుతోంది. ముత్యాలతో కూడిన తలంబ్రాలను ఈ సారి కార్గో, పోస్టల్ శాఖల ద్వారా పంపిణీ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే రాములోరి తలంబ్రాలు కలిపే ప్రక్రియ ప్రారంభం కావడంతో కళ్యాణానికి వచ్చే ప్రతి భక్తునికి తలంబ్రాల ప్యాకెట్లను అందించేందుకు దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాట్లు సాగుతున్నాయి. గోదావరి బ్రిడ్జి నుంచి రామాలయం ప్రాంగణం వరకు ప్రతి జంక్షన్లో తలంబ్రాలు అందించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. అదే విధంగా స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని భక్తులకు అందించేందుకు రెండున్నర లక్షల లడ్డు ప్రసాద పాకెట్లను సిద్ధం చేస్తున్నారు.

రక్షణ వలయంలో భద్రాద్రి..

శ్రీ సీతారాముల కళ్యాణానికి దేశ నలు మూలల నుంచి విచ్చేసే వీఐపీలు, వీవీఐపీల కోసం అధికారులు భారీ పోలీసు బందోబస్తు చేపట్టేందుకు సన్నాహాలు చేస్తున్నారు. స్వామి వారి కళ్యాణానికి దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కేంద్ర, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు హాజరయ్యే అవకాశాలు ఉండటంతో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సరిహద్దున ఉన్న ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలో మావోయిస్టుల కార్యకలాపాలు చురుకుగా సాగుతున్న నేపథ్యంలో 2 వేల మంది పోలీసులతో బందోబస్తు చేపట్టేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు కసరత్తు చేస్తున్నారు. అలాగే సరిహద్దు ప్రాంతాలలో మావోయిస్టుల కార్యకలాపాల నియంత్రణ కోసం కూంబింగ్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు.

ప్రముఖుల రాక

కల్యాణానికి, పట్టాభిషేకానికి రాష్ట్ర స్థాయి అధికారులతో పాటు గవర్నర్ హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి. లోక కళ్యాణార్థం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన భద్రాచలం శ్రీ రామ దివ్య క్షేత్రంలో జరిగే శ్రీ సీతారాముల కళ్యాణానికి భద్రాద్రి సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. సీతారాముల కళ్యాణానికి గడువు సమీపిస్తుండటంతో భద్రాద్రి జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమై ఉంది. జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్, దేవస్థాన ఈవో రమాదేవి, గ్రామ పంచాయతీ అధికారులు, ఆర్ డబ్ల్యూఎస్, ఆర్ అండ్ బీ వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి.

# కాంగ్రెస్ అంటేనే అబద్ధాలు, కుట్రలు..

హైదరాబాద్,కాంగ్రెస్ పార్టీ అంటేనే అబద్ధాలు, కుట్రలు అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఎద్దేవా చేశారు. ఇవాళ హైదరాబాద్‌లో నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎంపీ లక్ష్మణ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు. రుణమాఫీపై సీఎం రేవంత్ రెడ్డి ప్రకటనపై బీజేపీ రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్ ఘాటుగా స్పందించారు. రుణమాఫీ అనేది కాంగ్రెస్ ఎన్నికల స్టంట్ మాత్రమే అని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలకే దిక్కులేదని.. రుణమాఫీపై సీఎం రేవంత్ రెడ్డి తాజాగా మోసపూరిత ప్రకటనలు చేశారన్నారు. కాంగ్రెస్ అంటేనే మోసం, కుట్రలు అని లక్ష్మణ్ అన్నారు. మరోవైపు బీఆర్ఎస్ పార్టీపైనా విమర్శలు గుప్పించారు. కాళేశ్వరంలో అవినీతిని బయటికి తీస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి .. దానిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ కు ప్రజలు ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ విధానాలు ఒక్కటే అన్నారు. ఆ రెండు పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ నేత నిరంజన్‌రెడ్డి.. 60 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని అన్నారని, కాంగ్రెస్ అంటేనే అబద్ధాలు, కుట్రలు అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ,



బీఆర్ఎస్ ఒక్కటే అని ప్రజలు నమ్ముతున్నారన్న లక్ష్మణ్.. హస్తం పార్టీకి ఎందుకు ఓటు వేయాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో బీఆర్ఎస్ నేతలు అవినీతిపరులన్న రేవంత్ రెడ్డి.. ఇప్పుడెందుకు వారిని పార్టీలో చేర్చుకుంటున్నారని ప్రశ్నించారు.

# 'ఉగ్రవాదిని కాదు.. నేను అరవింద్ కేజ్రీవాల్‌ని'




న్యూఢిల్లీ,ఢిల్లీ లిక్కర్ పాలసీ మనీలాండరింగ్ కేసులో అరెస్టై జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ దేశానికి, ఢిల్లీ ప్రజలకు కోసం ఒక కుమారుడుగా, సోదరుడుగా పనిచేశారని ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్ అన్నారు. తీహార్ జైలు నుంచి సీఎం అరవింద్ కేజ్రీవాల్ పంపిన సందేశాన్ని మీడియాకు సంజయ్ సింగ్ వెల్లడించారు. 'నా పేరు అరవింద్ కేజ్రీవాల్. నేను ఉగ్రవాదిని కాదు. మూడు సార్లు ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఎన్నికైన నేను పంజాబ్ సీఎం భగవంత్ సింగ్ మాన్‌ను తీహార్ జైల్‌లో గ్లాస్ గోడ ద్వారా కలిశాను. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆప్‌పై ఎంత ద్వేషం పెంచుకున్నారో తెలుసుకోవడానికి ఇదే నిదర్శనం' అని సీఎం కేజ్రీవాల్ తెలిపారన్నారు. 24 గంటలు సీఎం అరవింద్ కేజ్రీవాల్ మనోభావాలను దెబ్బతీయాలని ప్రయత్నం చేస్తున్నారని సంజయ్ సింగ్ మండిపడ్డారు. 'జైలులో ఉ?న్నది సీఎం అరవింద్ కేజ్రీవాల్. ఆయన ఓ మట్టి మనిషి.. అయన్ను ఎంత విచ్ఛినం చేయాలని చూసినా అంతే బలంగా తిరిగి వస్తారు. తీహార్ జైలులో అరవింద్ కేజ్రీవాల్ కలసిన పంజాబ్ సీఎం భగవంత్ సింగ్ భావోద్వేగానికి గురయ్యారు. ఇది మనందరికీ చాలా ఉద్వేగభరితమైన విషయం. ప్రధాని మోదీ, బీజేపీకి సిగ్గు చేటు' అని సంజయ్ సింగ్ అన్నారు. 'ప్రధాని మోదీ సోమవారం ఇచ్చిన ఇంటర్వ్యూలో ఎలక్టోరల్ బాండ్ల పథకం ఉత్తమమైనది అన్నారు. ఎలక్టోరల్ బాండ్ల పథకం రాజ్యాంగ, చట్ట వ్యతిరేకమని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. మోదీ సుప్రీ కోర్టు తీర్పును అవమానించారు. మోదీ సుప్రీం కోర్టుక, దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి' అని సంజయ్ సింగ్ డిమాండ్ చేశారు.

# అవినీతికి మారు పేరు ఆర్‌జేడీ..

గయ : బీహార్ ఈ దురహంకార కూటమి సభ్యులు సనాతన్‌ను డెంగ్యూ మలేరియా అని పిలుస్తారని, రామ మందిరాన్ని వ్యతిరేకిస్తున్నారని అన్నారు ప్రధాని మోదీ. వారికి ఎలాంటి దృక్పథం, విశ్వాసం లేవని ఆయన అన్నారు. మూడోసారి బీహార్ పర్యటనలో ఉన్న ఆయన ఈరోజు బీహార్‌లోని గయలో జరిగిన ఎన్నికల ప్రచారం సభలో మాట్లాడుతూ ఆర్‌జేడీ బీహార్‌ను చాలా సంవత్సరాలు పాలించిందన్నారు.

కానీ తమ ప్రభుత్వాలు చేస్తున్న పనులపై చర్చించే ధైర్యం వారికి లేదన్నారు. బీహార్‌లో అవినీతికి మరో పేరు ఆర్జేడీ అంటూ విరుచుకుపడ్డారు. బీహార్ విధ్వంసానికి ఆర్జేడీ పెద్ద ముద్దాయని, చివరకు పశువుల మేతను సైతం దొంగిలించారని విమర్శించారు. భారతదేశం సుభిక్షంగా మారాలని రాజ్యాంగ నిర్మాతలు కలలు కనేవారని, అయితే దశాబ్దాలుగా దేశాన్ని పాలించిన కాంగ్రెస్ ఆ అవకాశాన్ని కోల్పోయి దేశ సమయాన్ని వృథా చేసిందని కాంగ్రెస్‌పై ప్రధాని దాడి చేశారు. బీజేపీ విజయాన్ని లెక్కించే సమయంలో 4కోట్ల మందికి ఇళ్లు ఇచ్చామని చెప్పిన ప్రధాని రాష్ట్రీయ జనతాదళ్ మాత్రం తన స్వప్రయోజనాలను మాత్రమే నెరవేర్చిందన్నారు. రేపు శ్రీరామ నవమి పవిత్ర పండుగ అని అంటూ రేపు అయోధ్యలో సూర్యకిరణాలు రాంలాలా శిరస్సుకు ప్రత్యేక అభిషేకం చేయనున్నాయన్నారు.



వారి వల్లే ఈ ప్రధాని పదవి

పేదల ఇంటి నుంచి బయటకు వచ్చిన తర్వాత మీ ఆశీస్సులతో ఇక్కడికి చేరుకున్నానని మోదీ అన్నారు. డాక్టర్ రాజేంద్రబాబు, బాబా సాహెబ్ అంబేద్కర్ లు రాజ్యాంగం ఇవ్వకపోతే వెనుకబడిన కుటుంబంలోని కొడుకు ప్రధానమంత్రి అయ్యేవాడు కాదన్నారు. రాజ్యాంగం గురించి మాట్లాడుతూ.. మన దేశం వైవిధ్యంతో నిండి ఉందన్నారు.

# మద్యం ప్రియుల బ్యాడ్ న్యూస్..24 గంటలపాటు వైన్స్ దుకాణాలు బంద్

హైదరాబాద్ః శ్రీరామ నవమిని సందర్భంగా రేపు ఉదయం ఆరు గంటల నుంచి ఎల్లుండి ఉదయం ఆరు గంటల వరకు జంట నగరాల్లో (హైదరాబాద్, సికింద్రాబాద్) మద్యం విక్రయాలపై ప్రభుత్వం నిషేధం విధించింది. ఈ మేరకు హైదరాబాద్ సీపీ శ్రీనివాసరెడ్డి. ట్రై కమిషనరేట్ల పరిధిలోని మద్యం దుకాణాలు, కల్లు కాంపౌండ్‌లు, బార్ అండ్ రెస్టారెంట్లలో మద్యం విక్రయాలు నిలిపివేయాలని సూచించింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. శ్రీరామ నవమి సందర్భంగా 24 గంటలపాటు మద్యం దుకాణాలు మూతబడనున్నాయన్న వార్త తెలియడంతో మందుబాబులు ఈ ఉదయం నుంచే ఉదయం క్యూకట్టారు. మరోవైపు, ఎండలు మండిపోతుండడంతో రాష్ట్రవ్యాప్తంగా మద్యం అమ్మకాలు విపరీతంగా పెరిగాయి. మరీ ముఖ్యంగా బీర్లు ఒక రేంజ్‌లో అమ్ముడుపోతున్నాయి. ఎండల నుంచి వైన్‌ల కోసం చాలామంది చల్లని బీరు కోసం షాపుల ముందు క్యూ కడుతున్నారు. బీర్లకు ఒక్కసారిగా డిమాండ్ పెరగడంతో ఆ మేరకు సరఫరా చేయలేక దుకాణదారులు చేతులెత్తేస్తున్నారు. సాధారణంగా ప్రధాన బ్రాండ్ల బీర్లను ఒక్కో షాపునకు 20




నుంచి 25 కేసులు కేటాయిస్తారు. ఈ నిమిషాల వ్యవధిలోనే ఖాళీ అయిపోతున్నట్టు దుకాణదారులు చెబుతున్నారు. గ్రేటర్ హైదరాబాద్ మొత్తం రోజుకు దాదాపు 80 వేల కేసులకు పైగా బీర్లు అమ్ముడుపోతుండగా, ఇప్పుడు అదనంగా మరో 20 వేల కేసుల బీర్లకు డిమాండ్ ఉన్న వ్యాపారులు.

# రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర : రాహుల్ గాంధీ



ఢిల్లీ: లోక్ సభ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో విజయం సాధించి.. భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు ఆర్ఎస్ఎస్, బీజేపీ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయని రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. ఎన్నికల నేపథ్యంలో నేడు కేరళలోని వయనాడ్ లో ఆయన రోడ్ షో లో ఉంటుంది. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీజేపీ శక్తులు భారత రాజ్యాంగాన్ని ధ్వంసం చేయాలని చూస్తున్నాయని, కాంగ్రెస్ పార్టీ, భారత కూటమి రాజ్యాంగాన్ని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నాయని వివరించారు. అలాగే ప్రధాని మోడీ దేశంలోని అత్యంత ధనవంతులను రక్షిస్తారని రాహుల్ గాంధీ. కాగా ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కేరళలోని వయనాడ్ స్థానం నుంచి పోటీ చేస్తుండగా.. ప్రస్తుతం ఆయన ఈ స్థానం నుంచి సిట్టింగ్ ఎంపీగా కొనసాగుతున్న విషయం తెలిసిందే.

# పౌర హక్కులపై మోడీ సర్కార్ ముప్పేట దాడి..



సిరిసిల్ల,దేశంలో పౌర హక్కులపై కేంద్రంలోని మోడీ సర్కార్ ముప్పేట దాడి చేస్తున్నదని సీపీఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ఆరోపించారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కార్మిక భవన్ లో స్వర్గీయ చంద్ర రాజేశ్వరరావు 30 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ చంద్ర రాజేశ్వరరావు తన జీవితాన్ని కమ్యూనిస్టు పార్టీకి అంకితం చేశారని అన్నారు. దోపిడి రహిత, వర్గ రహిత సమాజం కోసం తన జీవిత కాలమంతా చేసిన పోరాటాలు స్ఫూర్తి దాయకమని అన్నారు. ప్రస్తుతం కేంద్రంలోని మోడీ సర్కార్ అవలంబిస్తున్న విధానాలపై మండిపడ్డారు. లౌకిక వ్యవస్థను పూర్తిగా దెబ్బతీసి పౌరుహక్కులను కాలరాస్తున్న విధానాలను ఎండగట్టారు. అబద్దాలతో కాలం వెళ్ళదీస్తూ కార్పొరేట్లకు దేశవ్యాప్తంగా 12 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేయడమే కాకుండా రైతులకు మొండి చెయ్యి చూపారని అన్నారు. దేశంలో జరుగుతున్న పరిణామాలు స్పష్టంగా ప్రజలకు అర్థం కావాలంటే మోడీ దిగిన తర్వాత స్పష్టమవుతుందని తెలిపారు. రాష్ట్రంలో గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఫోన్ టాపింగ్ వ్యవహారంలో ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సమగ్రంగా విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుత రాజకీయ పరిణామాలు, పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని భారత కమ్యూనిస్టు పార్టీ ఇండియా కూటమి తో కలిసి పనిచేస్తున్నదని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు మర్రి వెంకటస్వామి, సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కడారి రాములు, సిపిఐ పట్టణ కార్యదర్శి పంతం రవి, నాయకులు నల్ల చంద్రమౌళి, నాగరాజు, మంద సుదర్శన్, అజ్జ వేణు తదితరులు పాల్గొన్నారు.


సంపాదకీయం

బుధవారం 17-04-2024

# బీజేపీ వ్యక్తిపూజ మ్యానిఫెస్టో

ఎన్నికల సీజన్ వచ్చిందంటే ప్రతి పార్టీ ఓ మ్యానిఫెస్టో విడుదల చేయడం ఆనవాయితీ. పార్టీ ఇచ్చే వాగ్దానాలన్నిటిని గుదిగుచ్చి అందులో ఏకరువు పెడతారు. ఇటీవలి కాలంలో మ్యానిఫెస్టోలకు అందమైన పేరు పెట్టడమూ చూస్తున్నాం. కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోను 'పాంచ్ న్యాయ్' (ఐదు న్యాయాలు) అని పిలిస్తే.. తాజాగా విడుదలైన బీజేపీ మ్యానిఫెస్టోకు 'బీజేపీ సంకల్ప పత్ర.. మోదీకీ గ్యారెంటీ' అని ఓ అసాధారణమైన పేరును తగిలించారు. ఓ జాతీయ పార్టీ మ్యానిఫెస్టోకు ఓ వ్యక్తి పేరు తగిలించడం విశేషమే కదా! మ్యానిఫెస్టో పేరులోనే కాదు లోపల నిండా మోదీ పరుచుకుని ఉండటం గమనార్హం. 2014 మ్యానిఫెస్టోలో మోదీ పేరు కేవలం మూడుసార్లు మాత్రమే వస్తే ఇందులో 65 సార్లు ప్రస్తావనకు రావడం పదేండ్లలో మారిన బీజేపీ పరిస్థితికి అద్దం పడుతున్నది. ఇందులో ఇచ్చిన గ్యారెంటీలు ఏ మేరకు ఓట్లు తెస్తాయనేది అలా ఉంచితే, మోదీయే తమకు దిక్కు అని బీజేపీ గట్టిగా నమ్ముతున్నట్టు మాత్రం కచ్చితంగా చెప్పవచ్చు. ఎప్పుడైనా పాత హామీలు ఏ మేరకు అమలయ్యాయనేదాన్ని బట్టి కొత్త హామీల మీద నమ్మకం ఏర్పడుతుంది. ఈ విషయంలో బీజేపీ రికార్డు అంతంత మాత్రంగానే ఉన్నది. ఉదాహరణకు 2019 మ్యానిఫెస్టోలో 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చారు. ఇది అమలైందా లేదా అనేది తెలుసుకునేందుకు పెద్దగా అధ్యయనం చేయాల్సిన పనిలేదు. రైతులు డిమాండ్ల కోసం మళ్లీ ఉద్యమబాట పట్టడం చూస్తే బీజేపీ హామీ ఏ మేరకు అమలైందో తెలుస్తుంది. కనీస మద్దతు ధర హామీ పరిస్థితి కూడా అంతే. ఇక ఉద్యోగాల హామీ, ఖాతాల్లో 15 లక్షల గురించి ఎంత తక్కువగా చెప్పుకొంటే అంత మంచిది. అందుకే గత పదేండ్లలో ఏం సాధించారో చెప్పకుండా కేవలం మోదీ ఇమేజీ మీద ఆధారపడి బీజేపీ రంగంలోకి దిగింది. పోయినసారి జాతీయ పౌర రిజిస్ట్రీ (ఎన్ఆర్సీ)ని అచిరకాలంలోనే అమలు చేస్తామని చెప్పారు. ఈసారి మ్యానిఫెస్టోలో దాని ప్రస్తావనే లేకపోవడం మారిన బీజేపీ ప్రాధాన్యాలను తెలియజేస్తున్నది. ఇంతకూ 2024 మ్యానిఫెస్టోలో ఏమున్నది? అని తరచి చూస్తే ప్రత్యేకమైన అంశాలు ఏవీ కనిపించవు. ప్రజలు ఆశగా, ఆర్తిగా ఎదురుచూస్తున్న అనేక అంశాలపై మ్యానిఫెస్టోలో ఎలాంటి హామీలు లేకపోవడం గమనార్హం. రైతురుణమాఫీ, ఆదాయపన్ను రాయితీ, చట్టసభల్లో బీసీ రిజర్వేషన్ పెంపు, ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ, జాతీయ ప్రాజెక్టు హోదాల వంటివి నామమాత్రంగానైనా ప్రస్తావించకపోవడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? పైపై మెరుగులతో పాతను కొనసాగిస్తామనడం తప్ప కొత్తగా తెచ్చే మార్పులేవీ ఉండబోవని బీజేపీ మ్యానిఫెస్టోను చూస్తే అర్థమవుతుంది. మహిళాశక్తి, యువశక్తి, రైతులు, పేదలు అనే నాలుగు స్తంభాలపై వికసిత భారతాన్ని ఆవిష్కరిస్తామని ప్రధాని మోదీ అంటున్నారు. గత పదేండ్లలో నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురయ్యారని విపక్షాలు చెప్తున్నవి కూడా ఈ నాలుగు వర్గాలే కావడం గమనార్హం. ఇంటింటికీ వంటగ్యాస్, సౌరశక్తి ద్వారా ఉచిత విద్యుత్తు వంటి హామీలు మ్యానిఫెస్టోలో చోటుచేసుకోదగిన స్థాయివి కావు. ఇకపోతే ఉచితాలు. విపక్షాలు ఉచితాలను హామీ ఇస్తే రేవడీలు (తాయిలాలు) అని ఈసడించిన బీజేపీ మరో ఐదేండ్లు పేదలకు ఉచిత ధాన్యం పంపిణీ కొనసాగిస్తామని మ్యానిఫెస్టోలో హామీ ఇవ్వడం ఓ వైచిత్రి. పేదరికం గత పదేండ్లలో తగ్గకపోగా పెరిగింది. మరో ఐదేండ్లూ పరిస్థితి అంతే. ఇది బీజేపీ మ్యానిఫెస్టో చెప్పకుండానే చెప్పిన సంగతి. ప్రజల నుంచి వచ్చిన 15 లక్షల సూచనలతో మ్యానిఫెస్టో రూపొందిందని బీజేపీ నేతలు అంటున్నారు. కొందరు లబ్ధిదారులను పిలిపించి మ్యానిఫెస్టో విడుదల వేదికపై సన్మానించడం విశేషం. ఈ తతంగమంతా బీజేపీ ఆత్మవిశ్వాసాని కంటే అపనమ్మకాన్నే తెలియజేస్తున్నది. సరికొత్త మ్యానిఫెస్టో విడుదల కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. వేదిక మీద అంబేద్కర్ బొమ్మ, రాజ్యాంగ గ్రం థాన్ని అమర్చడం అదనపు చేర్పు. బీజేపీ మూడోసారి అధికారం లోకి వస్తే రాజ్యాంగాన్నే మార్చేస్తుందనే విపక్ష ప్రచారాల నేపథ్యంలో ఈ హంగామాను అర్థం చేసుకోవాల్సి ఉంటుంది. అంబేద్కర్ స్వయంగా వచ్చినా రాజ్యాంగాన్ని మార్చలేడంటూ ప్రధాని మోదీ ఇటీవల చేసిన ప్రకటన కూడా అంతే. 'హామీ' స్థానంలో 'గ్యారెంటీ' అనే మాటను ఇటీవలి కాలంలో కాంగ్రెస్ ఎక్కువగా వాడుకలోకి తెచ్చింది. ఆ మాట ను బీజేపీ అక్కున చేర్చుకోవడమే కాకుండా మోదీ పేరు తగిలించి తలకెత్తుకుంటున్నది. వాడి పారేసే వస్తువులకు ఇచ్చే 'గ్యారెంటీ' అనే పదాన్ని ఎన్నికల హామీలకు చేర్చడం ఈ కాలపు వింతే మరి.

# జగన్ విధ్వంస పాలనతో వెనకబడ్డ ఆంధ్రప్రదేశ్



విజయనగరం,నిరుద్యోగులకు తక్షణమే ఉద్యోగాలు కల్పించేలా ప్రణాళిక రూపొందించామని టిడిపి అధినేత చంద్రబాబు అన్నారు. అదికారంలోకి రాగానే తొలుత చేపట్టే పని అదేనిన అన్నారు. మహిళలను ఆదుకునేందుకు కూడా తక్షణ కార్యాచరణ చేస్తామని అన్నారు. జగన్ హయాంలో విద్యుత్, నిత్యవాసర ధరలు విపరీతంగా పెంచడంతో సామాన్యులు బతకలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఉత్తరాంధ్ర ప్రాజెక్టులను వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని తెదేపా అధినేత చంద్రబాబు విమర్శించారు. సలహాదారుల పేరుతో ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారని మండిపడ్డారు. వారికి ఇచ్చే డబ్బుతో ప్రాజెక్టులు పూర్తి చేయవచ్చన్నారు. విజయనగరం జిల్లా రాజాంలో నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు. టీడీపీ అధికారంలోకి రాగానే 25వేల కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేస్తాం. మెగా డీఎస్సీ ద్వారా టీచర్ ఉద్యోగాలు భర్తీ చేస్తాం. అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు రూ.25 వేలు ఇస్తాం. వెనుకబడిన వర్గాలకు 50 ఏళ్లకే పింఛన్' అని చంద్రబాబు కీలక ప్రకటనలే చేశారు. 'ఉత్తరాంధ్రలో 35 సీట్లు గెలుస్తాం. టీడీపీ సభలకు ప్రజలు స్వచ్ఛందంగా వస్తున్నారు. జగన్... జే..గన్ రెడ్డి. జగన్ అబద్ధాలు అద్భుతంగా చెబుతాడు. జగన్ అబద్ధాలు చెప్పడంలో పీహెచ్‌డీ చేశారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని గాలికి వదిలేశారు. జగన్ అంతా రివర్స్ పాలనే. జగన్ పాలనలో ఏపీ భ్రష్టు పట్టిపోయింది. జగన్ ఒక మానసిక రోగి' అని చంద్రబాబు ఆరోపించారు. 'జగన్‌రెడ్డిది విధ్వంస రాజ్యం. వైసీపీ పాలనలో ఉత్తరాంధ్ర కబ్జాలతో విలవిలలాడింది. నేను విశాఖను వాణిజ్య రాజధాని చేశాను. డ్రగ్స్, గంజాయి రాజధానిగా జగన్ మార్చాడు. జగన్‌కు విశాఖ మీద ప్రేమ లేదు.. ఇక్కడ సంపద మీదే ప్రేమ. ఉత్తరాంధ్రపై విజయసాయి, సుబ్బారెడ్డి పెత్తనం ఏంటి?. నేను రాష్ట్రంలో సంపద సృష్టించాను.. జగన్ మాత్రం తన ఇంటికి సంపద పెంచుకున్నాడు. జగన్ చెప్పేని అబద్దాలు.. చేసేవి మోసాలు. గులకరాయి పేరుతో జగన్ డ్రామాలు ఆడుతున్నారు. చేసిన నేరాలను ఇతరులపై తోయడంలో జగన్ దిట్ట' అని జగన్‌పై తీవ్ర స్థాయిలో చంద్రబాబు ధ్వజమెత్తారు. తారకరామతీర్థ సాగర్‌కు రూ.280 కోట్లు, తోటపల్లి ప్రాజెక్టుకు రూ.237 కోట్లు, వంశధార ఫేజ్-2కు రూ.420 కోట్లు, నాగావళి-వంశధార లింక్‌కు రూ.145 కోట్లు ఖర్చు పెట్టామని గుర్తు చేశారు. సీఎం జగన్ చెప్పేవన్నీ అబద్ధాలనీ, చేసేవన్నీ మోసాలని ధ్వజమెత్తారు. తెదేపా అధికారంలో ఉంటే 2020లోనే భోగాపురం విమానాశ్రయం పూర్తయి ఉండేదన్నారు. ఏడాదిన్నరలోగా ఎయిర్‌పోర్టు నిర్మాణాన్ని పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. రివర్స్ టెండరింగ్ పేరుతో ఎయిర్‌పోర్టు నిర్మాణానికి సేకరించిన భూముల్లో గొడవ పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ' గిరిజన వర్సిటీ విషయంలోనూ రివర్స్ టెండరింగ్ చేశారు. మా హయాంలో భావనపాడు పోర్టుకు టెండర్లు పిలిచా. మేం చేపట్టిన పనులు కొనసాగితే రాష్ట్రం అభివృద్ధి చెందేది. విశాఖలో వైకాపా నేతలు భూ కబ్జాలు చేశారు. మేం విశాఖను వాణిజ్య రాజధాని చేశాం. కానీ, వైకాపా ప్రభుత్వం విశాఖను గంజాయి, డ్రగ్స్‌కు రాజధాని చేసింది. ఇక్కడికి అదానీ డేటా సెంటర్, లులు, ఫ్రాంక్లిన్ టెంపుల్‌టన్ తెచ్చాను. ఎంతో కష్టపడి మెడ్‌టెక్ పార్కు తెచ్చా. వైకాపా ప్రభుత్వం వచ్చాక వాటన్నింటినీ తరిమేసింది. ఎవరి వల్ల అభివృద్ధి జరుగుతుందో ప్రజలు బేరీజు వేసుకోవాలి. జగన్‌కు విశాఖ నగరంపై ప్రేమ లేదు.. ఆస్తుల మీదే ప్రేమ. విశాఖలో విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డి పెత్తనం ఏంటి?' అని చంద్రబాబు ప్రశ్నించారు. పేద ప్రజల బాగు కోసమే నా ఆవేదన. నా బాధ. జగన్ వచ్చాక ఎస్సీలు, ఎస్టీలకు అన్యాయం జరిగింది. నాపై తప్పుడు కేసులు పెట్టారు.. వేధించారు. రాళ్ల దాడి కూడా చేస్తున్నారు. నేను అరెస్టయ్యాననే బెంగతో 203 మంది ప్రాణాలు వదిలారు. ఆ కార్యకర్తల కుటుంబాలకు భువనేశ్వరి ధైర్యం చెప్పారు. ప్రజల కోసం పని చేస్తున్న వ్యక్తి పవన్ కల్యాణ్. మోదీ మూడోసారి ప్రధాని అవుతారు. అందరం కలిసి రాష్ట్రానికి మళ్లీ పూర్వ వైభవం తీసుకొస్తాం. నా అనుభవం ఉపయోగించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తా. సంపద సృష్టించాలి.. వచ్చిన ఆదాయాన్ని సంక్షేమానికి ఖర్చు పెట్టాలి. వైకాపా పాలనలో ప్రజల ఆదాయం తగ్గింది. ఖర్చులు పెరిగాయి. కూటమి ప్రభుత్వం వస్తేనే యువతకు ఉద్యోగాలు వస్తాయి. అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ వేస్తా. డ్వాక్రా సంఘాల మహిళలను లక్షాధికారులను చేస్తా' అని చంద్రబాబు అన్నారు.

# పారిశుధ్యంలో ప్రజల భాగస్వామ్యం

విజయవాడ,రాష్ట్రంలో గతంలో ప్రజలు డెంగీ, తదితర వైరల్ జ్వరాలతో ఇబ్బందులు పడేవారు. కరోనా కారణంగా ఇప్పుడా భయం తగ్గింది. అయితే కరోనా వల్ల ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతలకు అలవాటు పడుతున్నారు. ఇది కొనసాగితే విషజ్వరాలు లేదా, అంటువ్యాధులు ప్రబలవని వైద్యనిపుణులు అంటున్నారు. పట్టణాలు,పల్లెలు అనే తేడా లేకుండా స్వచ్ఛంగా ఉంచాలని పదేపదే ప్రచారం చేస్తున్నా ప్రజలు పట్టించుకోవడం లేదు. ఎవరికి వారు తమకేంటన్న భావనతో అపరిశుభ్రతకు కారణమవుతున్నారు. అయితే కరోనా కారణంగా ప్రజలకు గుణపాఠం వచ్చినా.. మళ్లీ పాతపద్ధతులనే అవలింబిస్తున్నారని చెప్పాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నామని నాయకులు చెపుతున్నా వాస్తవం వేరే రకంగా కనిపిస్తోంది. పారిశుద్ధ్య లేమి కారణంగానే వ్యాధులు ప్రబలు తున్న విషయం సుస్పష్టం. అపరిశుభ్రత కారణంగా దోమలు విజృంభించడం, వింతవ్యాధులు విజృంభించడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నది. సీజనల్ వ్యాధుల నివారణ ప్రజల భాగస్వామ్యం తోనే సాధ్యమవుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. బహిరంగ ప్రదేశాలు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీలు దోమల నివారణతో పాటుగా పారిశుద్ధ్య నిర్వహణ చేసేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ పైన దృష్టి సారించి, ప్రభుత్వ ప్రయత్నాలతో కలిసి రావాలి. ముఖ్యంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు సొంత ఇళ్లలోని పారిశుద్యం అత్యంత కీలకమైన అంశం. ఇళ్ళలో పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టాల్సి ఉంది. ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యవంతం చేసి, పారిశుద్ధ్య నిర్వహణలో వారిని భాగస్వాములను చేసేందుకు ప్రభుత్వ అధికారులు, పురపాలక ప్రతినిధులు కృషి చేస్తూనే ఉన్నారు. ఇళ్ళలో పారిశుధ్య నిర్వహణ చేపట్టి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని పదేపదే కోరుతున్నారు. ముఖ్యంగా దోమల వృద్ధికి అవకాశం ఉన్న ఉన్న నీటి తొట్లు, నీటి నిలువ ప్రదేశాల్లో నీటిని తొలగించే చర్యలు తీసుకోవాలన్నారు. దీంతోపాటు ఇంటి మూలల్లో ఉన్న ఉపయోగంలో లేని వస్తువులను తీసివేసి, దోమల లార్వా వృద్ధికి అవకాశం లేకుండా చేసే చర్యలను చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పారిశుద్ధ్య నిర్వహణ పైన పైన దృష్టి సారించి సీజనల్ వ్యాధుల బారి నుంచి కాపాడుకునే ప్రయత్నం ప్రారంభించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఇళ్ళ ముందు కానీ లేదా ఇంటి లోపల నీటి నిలువ ఉండే ప్రాంతాల్లో నీటిని తొలగించే ప్రయత్నం చేయడం లేదు. ఇళ్లలో ఉన్న పనికిరాని లేదా ఉపయోగం లేని లేని వస్తువులను తొలగించుకోవాలి. అప్పుడేసీజనల్ వ్యాధులను రాకుండా నిరోధించగలం. కాలువల్లో వ్యర్థాలను, ప్లాస్టిక్‌ను పడేయడం వల్ల కూడా మురికినీరు నిలిచి పోతోంది. దీనికి ప్రజలే బాధ్యత వహించాలి.

# కూటమిలో తిరుగుపోట్లు ! పొత్తుల మేళంలో టిక్కెట్ల రగడ

విజయవాడ :ఓటు బ్యాంకు బ్యాలెన్సీల లెక్కలతో.. అధికారం గ్యారెంటీ అని ఏపీలో ప్రతిపక్ష కూటమి ముందస్తు సంబరాల్లో మునిగి తేలుతుంటే.. ఈ కూటమిలో టిక్కెట్ల కొట్లాట అధిష్టానం గుండెల్లో అలజడి రేపింది. టీడీపీ జనసేన, బీజేపీ కూటమిలో అసమ్మతి సెగలు రాజుకున్నాయి. మంటలు రగిలాయి. ఇక తిరుగుబావుటాలు తప్పటం లేదు. ఏపీలో ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీయ జిల్లాల్లోనే అసంతృప్తి వాదులు అధిష్టానాలతో అమీతుమీ తేల్చుకునేందుకు సిద్ధమయ్యాయంటే అతిశయోక్తి కాదు. విజయనగరం జిల్లా నుంచి అనంతపురం జిల్లా వరకూ అసంతృప్తి వాదులు తమ ఆయుధాలను సిద్ధం చేస్తుంటే.. అసమ్మతివాదులను బుజ్జగించే పనిలో అధిష్టానాలు నిమగ్నమయ్యాయి. మధ్యేయమార్గంగా ఉజ్వలభవిష్యత్తు, ఎమ్మెల్సీ పదవులు, కీలక పదవులతో రెబల్సునుఊరిస్తున్నారు. కొందరుసరే అంటే మరి కొందరు ససేమిరా అంటున్నారు.

ఉత్తరాంధ్రలో తలపోటు

ఇక విజయనగరం జిల్లా నెల్లిమర్ల అసెంబ్లీ నియోజకవర్గం సీటును జనసేనకు కేటాయించగా అక్కడ లోకం మాధవికి టిక్కెట్టు ఇచ్చారు. దీంతో టీడీపీలో జగడం ప్రారంభమైంది. ఇక్కడ జనసేనకు టిక్కెట్టు ఇవ్వొద్దని టీడీపీ నేతలు పట్టుపడుతున్నారు. పొత్తు ధర్మాన్ని పాటించాలని, అధికారంలోకి రాగానే టీడీపీ నేతలకు మంచి పదవులు ఇస్తామని నేరుగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు స్థానిక నేతలతో మాట్లాడారు. విశాఖపట్నం, అనకాపల్లి ఎంపీ సీట్లపై బీజేపీ ఆశావహులు గోల చేస్తున్నారు. విశాఖపట్నం సీటు కోసం జీవీఎల్ నరసింహారావు పట్టువదలి విక్రమార్కుడిలా ఢిల్లీలో ప్రయత్నాలు జరుపుతూనే ఉన్నారు.

పశ్చిమలో ..సహాయ నిరాకరణ

ఇక పశ్చిమ గోదావరిలో ఉండి అసెంబ్లీ, నర్సాపురం ఎంపీ స్థానంలో అభ్యర్థుల ఎంపికపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతోంది. సీఎం జగన్నువ్యతిరేకించితెలంగుదేశంపార్టీలోచేరిన సిట్టింగ్‌ఎంపీరఘురామకృష్ణంరాజువ్యవహారం.. ఇటు టీడీపీలోనూ.. అటు బీజేపీలోను అంతర్గత కుమ్ములాటకు దారి తీసింది. ఉండి సీటుపై అంతక ముందే టీడీపీలో ఇద్దరు రాజుల మధ్య గొడవ జరుగుతుంటే%ూ% మధ్యలో రఘురామ పేరు బయటకు రావటంతో ఉండి మండిపోతోంది. పోనీ నర్సాపురం ఎంపీ సీటును ఇవ్వాలంటే బీజేపీ నేతలు మెట్టు దిగటం లేదు. ఇక్కడ టీడీపీ శ్రేణులు మౌన దీక్ష పాటిస్తున్నారు. పోలవరం సీటు విషయంలోనూ టీడీపీ శ్రేణులు కోపంతో రగిలిపోతున్నారు.

కృష్ణాలో కొంప కొల్లేరు

ఇక విజయవాడ పశ్చిమ సీటులో చిచ్చు రేగటంతో అప్పటి వరకూ గంపెడాశలు పెట్టుకున్న జనసేన నాయకుడు పోతిన మహేష్వైసీపీలోచేరిపోయారు. తాజాగా పెడన, అవనిగడ్డ. ఉమ్మడి కృష్ణా జిల్లా కూటమిలో కుంపటి రాజుకుంటూనే ఉంది. పెడనలో అసంతృప్తి రగులుతోంది. పెడన టికెట్ ఆశించిన టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే బూరగడ్డ వేదవ్యాస్.. ఇండిపెండెంట్‌గా పోటీ చేయాలనే నిర్ణయానికి వచ్చారు. దీంతో పెడన రాజకీయాలు .. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమికి తలనొప్పిగా మారాయి. ఇప్పటికే జనసేన పార్లమెంటు అభ్యర్థి వల్లభనేని బాలసౌరి రంగంలోకి దిగారు. బూరగడ్డ వేదవ్యాస్ ను బుజ్జగిస్తున్నారు. కానీ తనకు సీటు ఇస్తానని చంద్రబాబు మోసం చేశారని బూరగడ్డ తీవ్ర మనస్థాపాన్ని ప్రదర్శిస్తున్నారు. ఎట్టి పరిస్థితిలోనూ తాను పోటీ చేయక తప్పదని గట్టిగా వాదిస్తున్నారు. అవనిగడ్డలో మాజీ ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ అభ్యర్థిత్వాన్ని వ్యవకిరేకిస్తూ.. జనసేన నేతలు రాజీనామాలు చేస్తున్నారు. వారితో చర్చలు జరిపేందుకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్‌ను అధిష్టానం రంగంలోకి దించింది. మండలి బుద్ధప్రసాద్, మండలి రాజేష్ ఇద్దరూ కలిసి.. జనసేన లోకల్ నాయకులు, కార్యకర్తలతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. వారిని బుజ్జగించి.. కలిసి పనిచేసేలా నచ్చజెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఇటు తిరువూరు టీడీపీలోనూ ముసలం పుట్టింది. టీడీపీ అభ్యర్థి కొలికపూడి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి మధ్య జగడంగా ఈ వ్యవహారం మారింది. టీడీపీ అభ్యర్థి కొలికపూడి శ్రీనివాస్ అభ్యర్థిత్వం మార్చాలని కొత్త డిమాండ్ తెరపైకి



వచ్చింది. కొందరు స్థానిక నేతలు పార్టీ ఎంపీ అభ్యర్థి కేశినేని చిన్నిని కలిసి అభ్యర్థిని మార్చాలన్నారు. కొలికపూడిని మార్చి శ్రీదేవికి టికెట్ ఇవ్వాలని కోరారు. అయితే ఇదంతా ఉండవల్లి శ్రీదేవి చేయిస్తున్నట్లు కొలికపూడి వర్గం ఆరోపిస్తుంది. దీంతో అక్కడ కొత్త కుంపటి మొదలైంది.

ప్రకాశం.. నెల్లూరు జిల్లాల్లోనూ

మరోవైపు.. ఉమ్మడి ప్రకాశం జిల్లా గిద్దలూరు, కందుకూరు టీడీపీలో అసమ్మతి రాజుకుంది. గిద్దలూరు, కందుకూరు అసెంబ్లీ స్థానాల్లో అసంతృప్తి నేతలు తిరుగుబాటుకు సిద్ధమయ్యారు. గిద్దలూరు నుంచి టీడీపీ అభ్యర్థిగా ముత్తుముల అశోక్‌రెడ్డిని అధిష్టానం ప్రకటించింది. దీంతో కూటమి నుంచి రెబల్ అభ్యర్థిగాజనసేన నేత ఆమంచి స్వాములు పోటీకి సిద్ధమయ్యారు. ప్రస్తుతం నెల్లూరు జిల్లా కందుకూరు టీడీపీ అభ్యర్థిగా.. ఇంటూరి నాగేశ్వరరావును అధిష్టానం ప్రకటించగా రెబల్ అభ్యర్థిగాఇంటూరి రాజేష్ పోటీకి సిద్ధమయ్యారు.

రాయలసీమలో అసమ్మతి సెగలు..

ఇక, ఉమ్మడి కర్నూలు జిల్లాలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమికి తలనొప్పులు తప్పటంలేదు. టీడీపీ, బీజేపీని అంతర్గత విభేధాలు పట్టిపీడిస్తున్నాయి. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో టీడీపీ సమస్యలు ఎదుర్కొంటోంది. బీజేపీ పోటీ చేసిన ఒకే ఒక్క నియోజకవర్గంలో నేతల మధ్య కుమ్ములాటలు బయటపడుతున్నాయి. ఆదోనిలో లుకలుకలు మూడు పార్టీలను ఇబ్బందుల్లోకి నెట్టేస్తున్నాయి. అటు.. ఎమ్మిగనూరులో టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య ఎంతకీ సయోధ్య కుదరటం లేదు. ఆలూరు, మంత్రాలయం, కోడుమూరు, ఎమ్మిగనూరు, నందికొట్కూరు, శ్రీశైలంలో టీడీపీకి సమస్యలు ఎదరవుతున్నాయి.. మరోవైపు, కడప జిల్లా రాజంపేట టీడీపీలో అసమ్మతి జ్వాల రగులుతోంది. టికెట్ ఆశించిన బత్యాల చెంగల్ రాయుడు.. పార్టీ ప్రకటించిన అభ్యర్థితో ఢీకొడుతున్నారు. పోటీపోటీగా ప్రచారానికి శ్రీకారం చుట్టారు. బత్యాల తీరు.. టీడీపీ అధిష్ఠానానికి తలనొప్పిగా మారింది. అయనకు సద్దిచెప్పే ప్రయత్నం చేసినా.. ఫలితం మాత్రం కనిపించటంలేదు. నియోజకవర్గంలో ఇద్దరు టీడీపీ నేతలు.. పోటాపోటీ ప్రచారాలతో.. తెలుగు తమ్ముళ్లు అయోమయంలో పడ్డారు.

టీడీపీ రాష్ట్ర కమిటీ పదోన్నతులు

జనసేన, బీజేపీతో పొత్తు కారణంగా తమ స్థానాలను కోల్పోయిన తెలుగుతమ్ముళ్లను బుజ్జగించేందుకు టీడీపీ అధినేత కసరత్తు పూర్తి చేసి 49 మంది ఔత్సాహికులకు టీడీపీ రాష్ట్ర నాయకత్వ బాధ్యతలు అప్పగించారు. ఇందులో అనంతపురం అర్బన్ నాయకుడు వైకుంఠం ప్రభాకర చౌదరికి ఏకంగా జాతీయ ప్రధాన కార్యదర్శి హోదాను కట్టబెట్టారు. ఉత్తరాంధ్ర నాయకుడు దాడి వీరభద్రరావుకు కేంద్ర కార్యాలయంలో ఎన్నికల సంఘం, పత్రికా సమావేశాల సమన్వయకర్తగా బాధ్యతలు అప్పగించారు. ఇలా రాష్ట్ర కమిటీలో ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, కార్యనిర్వాహక కార్యదర్శులు.. తదితర పదవులను అప్పగించారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించగానే ఈ 49 మందికి ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు.. జిల్లా పరిషత్ చైర్మన్ లు గాప్రాధాన్యం ఇస్తామనిపసుపు సేనను ఊరడించారని సమాచారం.

# ప్రతిష్ట కోసం బిజెపి

హైదరాబాద్,మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్,రంగారెడ్డి పరిధిలో బిఆర్ఎస్ అత్యధిక సీట్లను సాధించింది. ఈ క్రమంలో పార్లమెంటులో తమదే విజయం అన్న ధీమాలో ఉంది. అధికార కాంగ్రెస్ కూడా పావులు కదుపుతోంది. నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో నేతలను పార్టీలో చేర్చుకుంది. ఈ క్రమంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్‌లు కూడా ఆయా స్థానాల్లో పట్టు నిలుపుకునేందుకు ఆరాటపడుతున్నాయి. నగరంతో పాటు, రంగారెడ్డి పరిధిలో హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజిగిరి, చేవెళ్ల లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. అన్ని స్థానాలకు అబ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్ హైదరాబాద్ స్థానాన్ని పెండింగ్‌లో ఉంచింది. సికింద్రాబాద్‌లో ప్రకటించినా దానం నాగేందర్ ప్రచారాన్ని ముమ్మరం చేయడం లేదు. ఆయన అభ్యర్థిత్వంపై కాంగ్రెస్ అధిష్ఠానానికి అనుమానం ఉండడమే ఇందుకు కారణం. అక్కడ అభ్యర్థిని మారుస్తారన్న ప్రచారం సాగుతోంది. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ పరిధిలోని 24 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఒక్క స్థానం గెలువలేకపోయింది. ప్రతిపక్ష బీఆర్ఎస్ 16, బీజేపీ ఒకటి, ఎంఐఎం 7 స్థానాలను దక్కించుకున్నాయి. గ్రేటర్‌లో పట్టు లేకపోవడంతో అధికార కాంగ్రెస్ తాజా పార్లమెంట్ ఎన్నికల్లో సికింద్రాబాద్, మల్కాజిగిరి, చేవెళ్ల స్థానాలను కైవసం చేసుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తోంది. ఇందుకనుగుణంగా ఆయా సెగ్మెంట్లలో బలమైన అభ్యర్థులను రంగంలోకి దింపింది. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్‌లో మెజార్టీ సీట్లను పొందిన తాము పార్లమెంట్ ఎన్నికల్లో కూడా పైచేయి సాధిస్తామని బీఆర్ఎస్ నేతలు ధీమాగా ఉండగా, దేశవ్యాప్తంగా బీజేపీ గాలి వీస్తున్నందున ఆ మూడు స్థానాలతోపాటు ఈసారి హైదరాబాద్ ఎంపీ సీటును కూడా కైవసం చేసుకుంటామని కాషాయ నేతలు ధీమాను ప్రదర్శిస్తున్నారు. ఈ క్రమంలో పట్టు నిలుపుకునేందుకు కాంగ్రెస్, బిఆర్ఎస్, పాగా వేయాలని బిజెపి తహతహ లాడుతోంది. గ్రేటర్ హైదరాబాద్‌లో మూడు ఎంపీ సీట్లపై కమలంపార్టీ దృష్టి పెట్టింది. ఈసారి మూడు స్థానాలను కైవసం తీసుకునే దిశగా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో మూడు చోట్ల బలమైన అభ్యర్థులనే బరిలోకి దింపింది. ముగ్గురు అభ్యర్థులు అప్పుడే విస్తృతంగా తమ నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నారు. అన్ని పార్టీల కంటే బీజేపీ ప్రచారంలో ముందంజలో ఉంది. ముగ్గురు అభ్యర్థులు ఇప్పటికే ఒకసారి సెగ్మెంట్‌ను చుట్టేశారు. ఎన్నికలకు సమయం ఎక్కువగా ఉండడంతో ఎక్కువ సార్లు ఓటర్లను కలుసుకోవడం, పర్యటనలు, సమావేశాలు, మార్నింగ్, ఈవినింగ్ వాక్‌లు, బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సికింద్రాబాద్‌లో సిట్టింగ్ ఎంపీ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పోటీ చేస్తుండడంతో ఇక్కడ ఆయన గెలుపుపై ధీమాగా ఉన్నారు. కిషన్‌రెడ్డి ఇప్పటికే పలుమార్లు సికింద్రాబాద్ సెగ్మెంట్‌లోని అని నియోజకవర్గాల్లో పర్యటించారు. ఓటర్లను కలుసుకుని మోదీ హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తున్నారు. రెండోసారి పోటీ చేస్తుండడంతో ఆయనకు ఈ నియోజకవర్గంపై పట్టు ఉంది. తనకు ఉన్న పరిచయాలను వినియోగించు కుంటున్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో టికెట్ కేటాయించినప్పటీ నుంచి అభ్యర్థి ఈటల రాజేందర్ విస్తృతంగా కార్యకర్తల సమావేశాలు, కార్నర్ మీటింగ్‌లు, స్థానిక సంఘాలు, కుల సంఘాలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. సాయంత్రం పూట ఎక్కువగా కార్యకర్తల సమావేశాలను ఏర్పాటు చేసి ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చిస్తున్నారు. మరోవైపు ప్రచారం నిర్వహిస్తూనే నేరుగా కలుస్తూ..ఓటర్లను ఆకర్శిస్తున్నారు. ఈసారి ఎంపీగా గెలువాలనే లక్ష్యంతో ఈటల రాజేందర్ ఆయన కార్యక్రమాలను రూపొందించుకుని ముందుకు సాగుతున్నారు. మొదటి జాబితాలోనే బీజేపీ అభ్యర్థిగా ప్రకటించిన మాధవీ లత హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో తన ప్రచార జోరును పెంచారు. అప్పటికే ఆమె గత కొంతకాలంగా లతా మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాతబస్తీలో పలు సేవా, ఆరోగ్య, ధార్మిక కార్యక్రమాలను నిర్వహిస్తూ నియోజకవర్గంలో పట్టు సాధించింది. ఈ నేపథ్యంలో ఆమెను బీజేపీ అభ్యర్థిగా ఎంపిక చేసింది. ఇక అప్పటినుంచి చాంద్రాయణగుట్ట, యాకుత్‌పురా, చార్మినార్, గోషామహల్ కార్వాన్, మలక్‌పేట నియోజకవర్గాల్లో పర్యటనలు చేస్తున్నారు. మహిళలు, మహిళా సంఘాల ప్రతినిధులను ఆమె కలిసి మద్దతు కూడగట్టుకుంటున్నారు. మజ్లిస్ హయాంలో అభివృద్ధి లేదని, పేద ముస్లింలకు ఎలాంటి న్యాయం జరగడం లేదని ఆమె

# వేసవి ప్రయాణికులతో రైళ్లు రద్దీ

హైదరాబాద్,వేసవి ప్రయాణికులతో రైళ్లు రద్దీగా మారాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ట్రైన్‌లో వెళ్లడమంటే సాహసమే అని చెప్పాలి. ఈ రద్దీని దృష్టిలో పెట్టుకొని దక్షిణమధ్య రైల్వే ప్రత్యేక రైళ్లు నడపాలని నిర్ణయించింది. ఏకంగా 15 రైళ్లను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకొచ్చింది. రైల్వే ప్రయాణీకులు తాకిడి నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే జోన్ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రయాణీకుల సంఖ్యకు అనుగుణంగా రైళ్ల సంఖ్యను పెంచారు. 15 ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. వేసవిలో పెరుగుతున్న ప్రయాణీకుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక రైళ్లు మే ఒకటో తేదీ నుంచి ఆగస్టు రెండో తేదీ వరకు షెడ్యూల్ వారీగా రాకపోకలు కొనసాగిస్తాయని అధికారులు తెలిపారు. పాట్నా – సికింద్రాబాద్, హైదరాబాద్ – పాట్నా, దనపూర్ – సికింద్రాబాద్, దనపూర్ – బెంగుళూరు వంటి స్టేషన్ల మధ్య ఈ ప్రత్యేక రైళ్లు నడవనున్నాయి. రైళ్లు, రిజర్వేషన్ వివరాలకు ఎస్సీఆర్ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని అధికారులు సూచించారు. దక్షిణ మధ్య రైల్వే అధికారులు అదనంగా ఏర్పాటు చేస్తున్న రైళ్ల వల్ల ప్రయాణీకులకు ఎంతో మేలు కలుగనుంది. వేసవి సెలవులు నేపథ్యంలో అనేక ప్రాంతాలకు, టూర్లకు వెళ్లే వారి సంఖ్య అధికంగా ఉంటుంది. అందుకు అనుగుణంగా రైళ్లు లేకపోవడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రయాణీకుల ఇబ్బందులను గుర్తించిన దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తోంది. అదనంగా 15 రైళ్లను నడపాలని నిర్ణయించడం వల్ల వేలాది మంది ప్రయాణీకులు సాఫీగా ప్రయాణం సాగించేందుకు అవకాశం కలుగుతుంది. ప్రతిరోజూ వందలాది మంది ఆయా ప్రాంతాలు గుండా ప్రయాణాలు సాగించడానికి అనువుగా ఈ నిర్ణయం దోహదం చేస్తుందని అధికారులు వెల్లడిస్తున్నారు.

# పంట మార్పిడి చేసుకోండి

విజయనగరం,రైతులు పంట మార్పిడి చేసుకోవడం ద్వారా భూసారాన్ని కాపాడు కోవడంతో పాటు, పంటల దిగుబడి పెంచుకోవచ్చని వ్యవసాయాధికారులు తెలిపారు. ఏటా ఒకే పంట వెయ్యడం వలన దిగుబడులు ఆశించిన స్థాయిలో రావడం లేదని తెలిపారు. స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. రైతులు పంట మార్పిడే కాకుండా కనీసం రకాలను మార్చడం లేదన్నారు. చెరకులో నూతన రకాలు ఉన్నాయని వాటిని సాగు చేసుకోవాలని చెప్పారు. విత్తనం నిమిత్తం ప్రత్యేకంగా తోటలు పెంచుకోవాలని వివరించారు. ఆరునెలల వయసు గల చెరకును విత్తనంగా వాడాలని చెప్పారు. చెరకులో బిందు సేద్యం ద్వారా నీరు, ఎరువులు ఇవ్వాలని చెప్పారు. జిల్లాలో ఏటా పూర్తిస్థాయిలో వర్షాలు పడుతున్నా కురుస్తున్న రోజుల సంఖ్య తగ్గిపోతోందన్నారు. ఒకేసారి ఎక్కువ వర్షం పడుతోందని.. ఇదంతా వృథాగా పోతోందని వివరించచారు. ఉన్న నీటిని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు. బిందు సేద్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, రైతులకు 90 శాతం రాయితీ ఇస్తున్నారని చెప్పారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రికార్డు స్థాయిలో పట్టుబడిన నగదు

న్యూఢిల్లీ,ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారన్న విషయం తెలిసిందే. తమ గెలుపుకోసం ఓటర్లకు డబ్బు, మద్యం, మదక ద్రవ్యాలు, బంగారం, వెండి, ఖరీదైన వస్తువులను ఇస్తారు. ఇలా చేయడం రాజ్యాంగ విరుద్ధం. దీనితో కేంద్ర ఎన్నికల సంఘం ప్రలోభాలను కట్టడి చేయడానికి తమవంతు ప్రయత్నం చేస్తుంది. ఈసీ ప్రతి రాష్ట్రంలో ఎన్నికల ఫ్లయింగ్ స్వకాడ్స్‌ను ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తూ.. డబ్బు, మద్యం రవాణాను కట్టడి చేస్తుంది. ఈ దేశంలో ఎన్నికల సమయంలో కట్టల కొద్దీ నగదు, మద్యం, మదక ద్రవ్యాలు పట్టుబడుతుంటాయి. అయితే ఈ సారి మాత్రం రికార్డు స్థాయిలో రికవరీ జరిగింది. గత 75 ఏళ్ల లోక్‌సభ ఎన్నికల (లోక్‌సభ ఎన్నికలు) చరిత్రలోనే అత్యధిక మొత్తం 2024 ఎన్నికల సమయంలో పట్టుబడినట్లు కేంద్ర ఎన్నికల సంఘం తాజాగా ఎంపిక చేసింది.ఈసీఐ వెల్లడించిన డేటా ప్రకారం.. మార్చి 1వ తేదీ నుంచి ఏప్రిల్ 13వ తేదీ వరకు తొలి విడతలో డబ్బు, మద్యం, బంగారం, ఇతర వస్తువుల రూపంలో మొత్తం రూ. 4,650 కోట్లు రికవరీ అయ్యింది. అంటే సగటున రోజుకు రూ. 100 కోట్ల మేర రికవరీ జరిగినట్లు. ఇందులో నగదు రూ.395.39 కోట్లు కాగా, బంగారం, వెండి వంటి విలువైన లోహాల రూపంలో రూ.562.10 కోట్లు రికవరీ చేసినట్లు ఈసీ విడుదల చేసింది. అలాగే రూ.489.31 కోట్ల విలువ చేసే 3.58 కోట్ల లీటర్ల మద్యం పట్టుబడినట్లు.ఈ ఏడాది మొత్తం రికవరీలో సింహభాగం మాదకద్రవ్యాలదే కావడం లేదు. రూ.4,650 కోట్ల రికవరీలో 45 శాతం మేర మదక ద్రవ్యాలే ఈసీ ప్రదర్శించబడ్డాయి. మొత్తంగా రూ.2,068.85 కోట్ల విలువ చేసే డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నట్లు. 2019 ఎన్నికల సమయంలో రూ. 1,279.9 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టుబడ్డాయి. ఇక టీవీలు, ఫ్రిడ్జిలు, మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ గృహోపకరణాలు, బహుమతుల రూపంలో రూ. 1,142.49 కోట్ల మేర స్వాధీనం చేసుకున్నట్లు ఈసీ వివరించింది. 75 ఏళ్ల లోక్‌సభ ఎన్నికల చరిత్రలో ఇదే అత్యధిక మొత్తం అని ఈసీఐ తన డేటాలో ఉంది.గత లోక్‌సభ ఎన్నికల సమయంలో రూ. 3,475 కోట్లకు పైగా పట్టుబడింది. గత ఎన్నికల సమయంలో పట్టుబడిన దానితో ఇది 34 శాతం అధికమని నిరూపించబడింది. సమగ్ర ప్రణాళిక, సంయుక్త కార్యాచరణ, దర్యాప్తు సంస్థలు, ఇంత భద్రతా బలగాల మధ్య సమన్వయంతో పౌరుల సహకారంతో పాటు మొత్తం పెద్దలను స్వాధీనం చేసుకోగల్గుతున్నామని ఈసీ ఒక ప్రకటనలో పేర్కొంది.ఇక ఇప్పటి వరకు వివిధ రూపాల్లో ఈసీ స్వాధీనం చేసుకున్న మొత్తం రూ. 4,658 కోట్లలో రాజస్థాన్ తొలి స్థానంలో నిలిచింది. ఆ రాష్ట్రంలో మార్చి 1వ తేదీ నుంచి ఏప్రిల్ 13వ తేదీ వరకూ మొత్తం రూ. 778.52 కోట్లు స్వాధీనం చేసుకుంది. ఆ తర్వాత రూ. 605 కోట్లతో గుజరాత్ తర్వాత స్థానంలో నిలిచింది. ఇక తమిళనాడులో రూ.460.8 కోట్లు, మహారాష్ట్రలో రూ.431.3 కోట్లు, పంజాబ్‌లో రూ. 311.8 కోట్లు పట్టుబడింది. తెలుగు రాష్ట్రాల్లో తెలంగాణ నుంచి రూ. 121.84 కోట్ల మేర రికవరీ చేసుకోగా, ఆంధ్రప్రదేశ్ నుంచి రూ. 125.97 కోట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఈసీ అంచనాలు వెల్లడిస్తున్నాయి. ఎన్నికల అక్రమాలు, అవకతవకల్లో అత్యల్పంగా లద్దాక్, లక్షద్వీప ప్రాంతాలు నిలిచాయి.2024 లోక్‌సభ ఎన్నికలు మొత్తం ఏడు విడతల్లో జరగనున్న విషయం తెలిసిందే. తొలి ఫేజ్ ఎన్నికలు ఏప్రిల్ 19న ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 26న రెండో విడత', మే 7న మూడో విడత', మే 13న నాలుగో విడత, మే 20న ఐదో విడత, మే 25న ఆరో విడత, జూన్ 1న ఏడో విడత ఎన్నికలు జరుగుతున్నాయి. ఇక తొలి ఫేజ్‌లోనే ఇంత మొత్తంలో నగదు రికవరీ కావడం గమనార్హం. ఎన్నికలు ముగిసేసరికి ఇంకా పెద్ద మొత్తంలో నగదు పట్టుబడే అవకాశం లేకపోలేదు. ఇప్పుడు ఈ అంశం తీవ్ర చర్చనీయాంశమవుతోంది.

# పాలమూరు బిడ్డ సీఎం అయితే తట్టుకోవడం లేదు



నారాయణపేట, లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో 15 ఎంపీ సీట్లలో కాంగ్రెస్‌ను గెలిపిస్తే ముదిరాజ్ బిడ్డను మంత్రిగా చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో 10శాతంగా ఉన్న ముదిరాజ్ లకు కేసీఆర్ ఒక్క టికెట్ కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఈ సామాజిక వర్గానికి చెందిన ప్రజలను బీసీ–డీ నుంచి బీసీ–ఏ గ్రూప్‌లోకి మార్చేందుకు సుప్రీంకోర్టులో పోరాడతామన్నారు. ఆగస్టు 15 నాటికి రూ.2 లక్షల మేర రైతు రుణమాఫీ చేస్తాం' అని రేవంత్ అన్నారు. తాము ఇచ్చిన హామీని నెరవేర్చి రైతన్నలను ఆదుకుంటామని అన్నారు. ఈ విషయంలో బిఆర్ఎస్ నేతలు చేసే విమర్శలను తిప్పికొట్టారు. నారాయణపేటలో నిర్వహించిన 'కాంగ్రెస్ జనజాతర సభ'లో ఆయన మాట్లాడారు. సుప్రీం కోర్టులో కేసు నడుస్తున్నా.. పదేళ్లపాటు కేసీఆర్ పట్టించుకోలేదన్నారు. మరోవైపు మాదిగల వర్గీకరణ చేయాల్సిందేనని, వాళ్లకు న్యాయం జరగాల్సిందేని సీఎం అన్నారు. భవిష్యత్తులో మాదిగలకు మరిన్ని పదవులు ఇచ్చి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా కాంగ్రెస్ కార్యకర్తలు ఈ జెండాను వదల్లేదు. కాంగ్రెస్ పార్టీ పేదలకు, బీసీలకు టికెట్లు ఇచ్చి గెలిపించింది. వెనుకబడిన సామాజిక వర్గాలకు న్యాయం చేయడంలో కాంగ్రెస్‌కు మించింది లేదు. నారాయణపేట మున్సిపాలిటీకి భూగర్భ డ్రైనేజీ మంజూరు చేస్తాం. రేవంత్ రెడ్డిని ఊడగొట్టాలని భాజపా జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అంటున్నారు. పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కావాలని ఆమె ఎప్పుడైనా మోదీని అడిగారా? మక్తల్– వికారాబాద్ రైల్వే లైన్ కావాలని డిమాండ్ చేశారా? అని రేవంత్ ప్రశ్నించారు. గడిచిన పదేళ్లలో కేసీఆర్ ఎంతమందికి రెండు పడక గదుల ఇళ్లు ఇచ్చారో చెప్పాలని రేవంత్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇళు మంజూరు చేశాం. ఒక్కో ఇంటికి రూ.5 లక్షలు కేటాయించాం. బీసీలకు జనాభా దామాషా ప్రకారం నిధులివ్వాలి. వారికి న్యాయం చేసేందుకే బీసీ కులగణనకు తీర్మానం చేశాం. భారాస ప్రభుత్వం పదేళ్లపాటు ఉద్యోగ నియామకాలు చేపట్టలేదు. కేసీఆర్ పదేళ్లలోనే వందేళ్ల విధ్వంసాన్ని సృష్టించారు. పాలమూరు బిడ్డ, పేదోడి బిడ్డ సీఎం అయితే దొరలు ఓర్వలేకపోతున్నారని విమర్శలు గుప్పించారు. దొరలు మాత్రమే కుర్చీల్లో కూర్చోవాలా? పేద బిడ్డలు కూర్చోవద్దా? కేసీఆర్.. తర్వాత ఆయన కుమారుడు మాత్రమే సీఎం కావాలా? జైలులో ఉన్న బిడ్డను కాపాడుకునేందుకు భారాస పార్టీని మోదీకి తాకట్టుపెట్టారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని మోదీ కాళ్ల వద్ద ఉంచారు. భారాస ఓట్లన్నీ భాజపాకి మళ్లించాలని కేసీఆర్ చెబుతున్నారు. వందరోజులకే నన్ను గద్దె దించాలని కేసీఆర్ అంటున్నారు. పదేళ్లుగా అధికారంలో ఉన్న మోదీని గద్దె దించాలని ఎందుకు అనడం లేదన్నారు. కాంట్రాక్టర్లకో.. జాగీర్దార్లకో.. జమీందార్లకో కాంగ్రెస్ పార్టీ టికెట్లు ఇవ్వలేదు..సాధారణ రజక కుటుంబంనుంచి వచ్చివారిని, ముదిరాజ్ లకు టికెట్ ఇచ్చి గెలిపించుకున్నామన్నారు. రజకుడు కాంగ్రెస్ లో ఎమ్మెల్యే అయిండు.. మక్తల్ లో ముదిరాజ్ బిడ్డకు టికెట్ ఇచ్చి గెలిపించుకున్నామన్నారు. కేసీఆర్ ముదిరాజ్ బిడ్డలకు ఒక్క టికెట్ ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. అందుకే వంద అడుగులు గోతిలో బీఆర్ ఎస్ ను పాలి పెట్టారని అన్నారు. కేసీఆర్ నిర్లక్ష్యానికి ముదిరాజులు నష్టపోయారన్నారు.ఇచ్చిన మాట ప్రకారం ఉమ్మడి మహబూబ్ నగర్ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. పక్కనే కృష్ణానది పారుతున్న ఈ ప్రాంతానికి చుక్క నీరు లేదన్నారు. 4వేల కోట్లతో మక్తల్, నారాయణపేట్ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి ఈ ప్రాంతానికి న్యాయం చేస్తామని అన్నారు. ఎంతోకాలంగా నారాయణపేట్, కొడంగల్, పరిగి, వికారాబాద్ ప్రజలు రైల్వే లైన్ కోసం ఎదురు చూస్తున్నారు. గతంలో వికారాబాద్–కృష్ణా రైల్వే లైన్ ను ఆనాడు కాంగ్రెస్ కేటాయించింది.. కాంగ్రెస్ , బీజేపీ కుట్రలు చేసి ఆపాయి.. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో వికారాబాద్ కృష్ణా రైల్వే లైన్ తెస్తామన్నారు. ప్రధాని మోదీ, మాజీ సీఎం కేసీఆర్ పై సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ను ఓడించేందుకు మోదీ నుంచి కేసీఆర్ సుపారీ తీసుకున్నారని ఆరోపించారు. భువనగిరి, చేవెళ్ల, మహబూబ్ నగర్, జహీరాబాద్, మల్కాజ్‌గిరిలో బీజేపీని గెలిపించేందుకు ట్రై చేస్తున్నారని చెప్పారు. ప్రధానిగా మోదీ వచ్చి సిలిండర్ ను రూ.12 వందలు చేశారని విమర్శించారు. ప్రతి పేదవాని ఇంటికి కరెంట్ ఉండాలనే ఉద్దేశంతోనే ఉచిత కరెంట్ ఇచ్చామని తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ప్రతి గ్రామాన ఇళ్లు లేని వారికి ఇళ్లు ఇచ్చి ఆదుకుంది కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. కేసీఆర్ ఊరించి..ఊరించి ఊరవుతల ఇండ్లు కట్టి ఒక్కరికి కూడా ఇవ్వలేదని ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీ రెండు కలిసి కాంగ్రెస్ పార్టీని ఓడించాలని అంటున్నారని ఎందుకు ఓడించాలో చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ వచ్చిన మూడు నెలల్లో ముప్పై వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. పదేండ్లలో కేసీఆర్ విద్వాంసాలు సృష్టించారని అన్నారు. కేసీఆర్ తర్వాత కేటీఆర్ ముఖ్యమంత్రి కావడానికి ఇదేమైన రాచరికపు వ్యవస్థనా అని ప్రశ్నించారు. పాలమూరు బిడ్డలు ముఖ్యమంత్రులు కావద్దా అని సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. నారాయణపేటలో కాంగ్రెస్ జనజాతర భారీ బహిరంగ సభకు జనాలు భారీగా హాజరయ్యారు. ఈ సభలో ఎటుచూసినా జనాలే కనిపించారు. సభలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రసంగం చేశారు. తెలంగాణలో 15 ఎంపీ సీట్లలో కాంగ్రెస్‌ను గెలిపిస్తే ముదిరాజ్ బిడ్డను మంత్రిగా చేస్తానని మాటిచ్చారు. మాదిగల వర్గీకరణ జరగాల్సిందే.. వారికి న్యాయం జరగాల్సిందేనని భవిష్యత్‌లో మాదిగలకు మరిన్ని పదవులు ఇచ్చి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్, బీజేపీ ఏకమై సరితయాదవ్‌ను ఓడించారని.. ఎన్ని కష్టాలు ఎదురైనా కాంగ్రెస్ కార్యకర్తలు ఈ జెండాను వదలలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ కాంట్రాక్టర్లు, శ్రీమంతులకు టికెట్లు ఇవ్వలేదని విషయాన్ని ఈ సభావేదికగా రేవంత్ వెల్లడించారు.

### కరపత్రికను ఆవిష్కరించిన సైబరాబాద్ సీపీ

హైదరాబాద్,అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రతిఒక్కరూ తగు జాగ్రత్తలు పాటించాలని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి అన్నారు. జాతీయ అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా అగ్నిమాపక సేవల శాఖ అధికారులు సోమవారం సైబరాబాద్ సీపీ ఆఫీసులో అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలను, గోడప్రతులను సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, ఐపీఎస్., ఆవిష్కరించారు. ఈ సందార్భంగా సీపీ మాట్లాడుతూ.. అగ్ని భద్రతను నిర్ధారించండి దేశాభివృద్ధికి సహకరించండి' అనే థీమ్ తో ఈ ఏడాది అగ్నిమాపక వారోత్సవాలు జరుపుతున్నారన్నారు.

# ఈశాన్య చిత్రాల మొగ్గు ఎటు? బీజేపీ తన బలాన్ని నిలుపుకొంటుందా?

న్యూఢిల్లీ, ఈశాన్య ధ్రువీకరణలు భారత్‌లో ఎప్పటికీ ప్రత్యేకమే. పేరుకు ఎనిమిది సభలు ప్రత్యక్షంగా.. లోక్ ఉండే సీట్ల సంఖ్య కేవలం 25 మాత్రమే. ఒక్క అస్సాంలోనే 14 స్థానాలు ఉంటాయి. కాంగ్రెస్ కంచుకోటగా ఉండే ఈశాన్య రీజియన్‌లో.. గత దశాబ్ద కాలంలో బీజేపీ తన బలాన్ని పెంచుకుంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 14 ఎంపీ స్థానాలు గెలుచుకోగా.. కాంగ్రెస్ కేవలం 4 స్థానాలకే పరిమితమైంది. ప్రాంతీయ పార్టీలు ఏడు స్థానాల్లో విజయం సాధించాయి. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఆయా అంశాలలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులను పరిశీలిద్దాం..

అస్సాంలో డీలిమిటేషన్ పనిచేస్తుందా?

అస్సాంలో చేపట్టిన నియోజకవర్గాల పునర్విభజనతో లోక్‌సభ, అసెంబ్లీ స్థానాల్లో మార్పు లేనప్పటికీ, నియోజకవర్గాల భౌగోళిక సరిహద్దుల్లో మార్పులు జరిగాయి. దీనితో ముస్లింలు అధికంగా ఉండే సీట్ల సంఖ్య తగ్గింది. డీమిటేషన్‌తో బార్‌పేట లోక్‌సభ నియోజకవర్గంలో 77 వేల ఓట్లు తగ్గాయి. దీంతో కాంగ్రెస్‌కు పట్టుండే ఈ స్థానంలో విజయంపై బీజేపీ పోటీని ఎన్డీయే కూటమి ఆశలు పెట్టుకుంది. బార్పెట స్థానంలో ఎన్డీయే కూటమిలోని అసోం గణపరిషత్(ఏజీపీ) అభ్యర్థి ఫాణి భూషణ్ చౌదరి పోటీ చేస్తున్నారు.

మేఘాలయలో బీజేపీకి వెనుక సీటు

రాష్ట్రంలోని సీఎం కన్రాడ్ సంగ్మా ప్రతిపక్షని ప్రభుత్వంలో బీజేపీ జూనియర్ భాగస్వామిగా ఉన్నది. ఇక్కడ రెండు ఎంపీ స్థానాలైన షిల్లాంగ్, తురలో అధికార నేషనల్ పీపుల్స్ పార్టీకి(ఎన్‌పీపీ) కమలం పార్టీ మద్దతు ప్రకటించింది. ఒకప్పుడు కాంగ్రెస్ కంచుకోటగా ఉండే మేఘాలయంలో.. ఇప్పుడు ఎన్‌పీపీ, యూడీపీ వంటి ప్రాంతీయ పార్టీలు ఆధిపత్యం ప్రదర్శిస్తున్నాయి.


త్రిపురలో 'మోత' వినిపించేనా?

'గ్రేటర్ తిప్రాల్యాండ్' ప్రత్యేక రాష్ట్రం డిమాండ్ చేస్తున్న ప్రద్యోత్ దేవర్మ వ్యతిరేకని తిప్ర మోత పార్టీతో బీజేపీ జట్టు కట్టింది. రాష్ట్ర స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న భూమి, రాజకీయ హక్కులు, ఇతర సమస్యల పరిష్కారానికి తిప్ర మోతతో గత నెల కేంద్రం ఒప్పందం చేసుకొంటోంది. ఈస్టు త్రిపురలో ప్రద్యోత్ సోదరి కీర్తి సింగ్ పోటీ చేస్తున్నారు. గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 13 స్థానాలు గెలుచుకొన్న తిప్ర మోత పార్టీకి లోక్‌సభ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకంగా మారాయి.

అరుణాచల్‌లో బీజేపీ జోరు

ఈనెల 19న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలతోపాటు రాష్ట్రంలోని రెండు లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. అరుణాచల్‌లో నామినేషన్ల కోసం 10 సీట్లను బీజేపీ ఏకగ్రీవంగా గెలుచుకోవడం ఆసక్తికర అంశం. ఇందులో సీఎం పెమాఖ ండూ, డిప్యూటీ సీఎం చౌనా మీన్ ఉన్నారు. ఇదే ఊపుతో రెండు లోక్‌సభ స్థానాలను కూడా గెలుచుకుంటామని పెమాఖండూ ఆశాభావం వ్యక్తం చేశారు.

నాగాలాండ్, మిజోరంలో ఏం జరుగుతుంది?



ఈ రెండు స్థానాల్లో ఒక్కో లోక్‌సభ స్థానంలో ఉన్నాయి. స్వయం ప్రతిపత్తి ప్రాదేశిక మండలి ఏర్పాటులో జాప్యంపై నాగాలాండ్ తూర్పు రీజియన్‌లో ఆందోళనలు జరుగుతున్నాయి. ఆరు తూర్పు జిల్లాల్లో ప్రచారానికి దూరంగా ఉండాలని పార్టీలకు సూచించూ ఈస్టర్న్ నాగాలాండ్ పీపుల్స్ ఆర్గనైజేషన్(ఈఎన్‌పీవో) ఎన్నికల బహిష్కరణ పిలుపునిచ్చింది. మిజోరం లోక్‌సభ నియోజకవర్గంలో బహుముఖ పోటీ నెలకొంది. అధికార జోరం పీపుల్స్ మూవ్‌మెంట్(జడ్‌పీఎం) పార్టీ తొలిసారి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తోంది.

సిక్కింలో ఎదగాలనుకొంటున్న కమలం

19న సిక్కిం అసెంబ్లీకి, రాష్ట్రంలో ఒక్క లోక్‌సభ స్థానానికి ఎన్నికలు జరుగుతున్నాయి. జాతీయ అంశాలు, మోదీ ప్రభుత్వ పథకాలతో ఈ హిమాలయ రాష్ట్రంలో బలపడాలని బీజేపీ ఉవ్విళ్లూరుతోంది. సీఎం ప్రేమ్ సింగ్ తమాంగ్ అనుమతిని అధికార సిక్కిం క్రాంతికారి మోర్చా(ఎస్‌కేఎం)తో సీట్ల పంపిణీ చర్చలు విఫలమైన తర్వాత రాష్ట్రంలో ఒంటరిగా పోటీచేయాలని బీజేపీ నిర్ణయించింది. రాష్ట్రంలో రాజకీయ లక్ష్యంతో బీజేపీ కొత్త ఫైనాన్స్ చట్టం–2023లో 'సిక్కిమీస్' నిర్వచనాన్ని విస్తరించింది. స్థానిక లేప్చా, భూటియా, నేపాలీలను దాటి 1975 వరకు పాత స్థిరనివాసుల వారసులను ఇందులో చేర్చారు.

హింస నీడలో మణిపూర్

మైతీ, కుకీ వర్గాల మధ్య ఘర్షణ, అశాంతి పరిస్థితుల నేపథ్యంలో మణిపూర్‌లోని రెండు లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. రాష్ట్రంలో ఎన్నికల ఉత్సాహం కనిపించడం లేదు. ఇంఫాల్ లోయలో బహిరంగ సభలు నిర్వహించడం రాడికల్ మైతీ గ్రూపు రాజకీయ పార్టీలకు సూచించింది. కుకీ–జోమి వర్గం నుంచి ఎవరూ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ లేకపోవడం ఇదే తొలిసారి. ఈ కమ్యూనిటీలకు ఔటర్ మణిపూర్ నియోజకవర్గంలో 3 లక్షల ఓటు బ్యాంక్ ఉన్నది. ఈ రాష్ట్రంలోని రెండు స్థానాలను నిలబెట్టుకోవాలని బీజేపీ, మిత్రపక్షం నాగా పీపుల్స్ ఫ్రంట్(ఎన్‌పీఎఫ్) కన్నేశాయి.

# రైతు సంక్షేమమే రేవంత్ లక్ష్యం

జనగామ, రైతు సంక్షేమమే ధ్యేయంగా సీఎంరేవంత్ రెడ్డి పని చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. ధాన్యం కొనుగోళ్లకు ఆదేశాలు ఇచ్చారని అన్నారు. రైతుల సంక్షేమం విషయంలో రాజీ పడలేదన్నారు. 24గంటల కరెంట్, పెట్టుబడి, బీమా అన్నవి దేశంలో ఎక్కడా లేవన్నారు. మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని కొనియాడారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు, అవినీతిపైనా కఠిన చర్యలకు ఉపక్రమించారని అన్నారు. ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బంది రాకుండా ఆదేశించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందో గుర్తించి ఆదరించారని వెల్లడించారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచిత విద్యుత్‌ను రైతులకు అందిస్తూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నదిని అన్నారు. రేవంత్ పాలనపై ప్రజల్లో మరింత భరోసా పెరిగిందని అన్నారు. ఎన్నికలప్పుడే రాజకీయాలని, ఇప్పుడు ప్రజల అభివృద్దే ముఖ్యమని రేవంత్ నిరూపించారని అన్నారు. అవినీతికి తావు లేకుండా మద్దతు ధరలకు ధాన్యం కొనుగోళ్లను చేస్తామని చెప్పడంతో రైతులుకు భరోసా దక్కిందన్నారు. జిల్లాలో ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి చేరవేయడంలో ముందుంటామని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను అప్పటికప్పుడే పరిష్కారానికి కృషి చేయడాన్ని అభినందించారు.

# కింగ్ ఎవరు..?

అమరావతి, నామినేషన్ల ఘట్టానికి టైం దగ్గర పడుతుండటంతో నెల్లూరు జిల్లాలో రాజకీయాలు రంజుగా మారాయి. అటు కావలి నియోజకవర్గంలో అయితే అభ్యర్థుల మాటలతూటాలతో ప్రచారం రోజురోజుకి పొలిటికల్ హీట్ పెంచుతుంది. మరోవైపు ఈసారి కావలిలో ముగ్గురు బలమై అభ్యర్థులు పోటీ పడుతుండడంతో ఈ ముక్కోణపు పోటీలో విజయం ఎవరిని వరిస్తుందన్న చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. మరో నెల రోజుల్లో ఎన్నికలు జరగనుండడంతో కావలి కింగ్ ఎవరనేది ప్రజల్లో ఉత్కంఠ రేపుతోంది.నెల్లూరు జిల్లా కావలి నియోజవర్గం లో ఎన్నికల దగ్గర పడుతుండడం రాజకీయం రసవత్తరంగా మారుతుంది. ఈసారి జరిగే ఎన్నికల్లో ఇక్కడ ముగ్గురు బలమైన అభ్యర్థుల మధ్య పోటీ నెలకొంది. అభ్యర్థులు ప్రచారాల్లో తలమునకలై ఉన్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఈసారి కూడా వైసీపీ తరపున సిట్టింగ్ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పోటీలో ఉన్నారు. ఈయన 2009 లో చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ స్థాపించినప్పుడు కావలి లో రాజకీయ అరంగేట్రం చేశారు. అప్పట్లో పీఆర్పీ అభ్యర్థిగా పోటీ చేసి. టీడీపీ అభ్యర్థి బీద మస్తాన్‌రావు చేతిలో ఓడిపోయారు. రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ మూడో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.తరువాత రామిరెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమిపాలయ్యారు. తదనంతరం చోటు చేసుకున్న రాజకీయ పరిణమాలతో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి స్థాపించిన వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. వైసీపీలో చేరి 2014 ఎన్నికల్లో పోటీ చేసి టీడీపీ నుంచి మరోసారి పోటీ చేసిన అప్పటి ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావుపై స్వల్ప ఆధిక్యంతో గెలుపొందారు. అసెంబ్లీలో అడుగుపెట్టిన రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి 2014 లో టీడీపీ అధికారంలోకి వచ్చినా పార్టీ మారకుండా వైసీపీలోనే కొనసాగారు.2019 కూడా ముక్కోణపు పోటీ జరిగింది. వైసీపీ తరఫున రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ మరో సారి పోటీలో నిలిచి గెలుపొందారు. టీడీపీ అభ్యర్థిగా కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, జనసేన నుండి పారిశ్రామికవేత్త పసుపులేటి సుధాకర్ పోటీ చేశారు. ఈ పోటీలో రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి 13 వేల మెజారిటీతో గెలుపొందారు. రెండవ స్థానంలో టీడీపీ అభ్యర్థి కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి 81వేల పై చిలుకు ఓట్లు తో రెండోస్థానం లో నిలిచారు. జనసేనపార్టీ తో రాజకీయ అరగ్రేటం చేసిన పసుపులేటి సుధాకర్ 10 వేల ఓట్లు సాధించి మూడో స్థానంలో నిలిచారు.2014, 2019 లో విజయం సాధించిన రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి హ్యాట్రిక్ విజయంపై కన్నేసి ముందుకుసాగుతున్నారు. అయితే ఈ సారి ఆయన గెలుస్తారా? లేదా? అన్న అన్న అనుమానాలు వైసీపీ వర్గాల్లోనే వ్యక్తమవుతున్నాయి 2019 లో జనసేన అభ్యర్థిగా పోటీ చేసిన పసుపులేటి సుధాకర్ జనసేనకి రాజీనామా చేసి బీజేపీ లోకి వెళ్లి అతి కొద్ది కాలంలోనే ఆ పార్టీకికూడా రాజీనామా చేశారు. టికెట్ ఇస్తారు అని ఆశతో టీడీపీలోకి వచ్చినా దక్కకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి రెడీ అయి ప్రచారం చేసుకుంటున్నారు.ఇక టీడీపీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి అన్ని వర్గాలను ఆకట్టుకుంటూ ప్రచారంలో దూసుకుపోయే ప్రయత్నం చేస్తున్నారు. అధికార వైసీపీపై ఉన్న వ్యతిరేకత, రెండు సార్లు గెలిచిన ఎమ్మెల్యేపై ఉన్న నెగిటివ్‌ని ను తనకు అనుకూలంగా మలుచునే ప్రయత్నాల్లో భాగంగా ఆయా ప్రాంతాల్లో ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తూ కావలి కింగ్ తానేనని ధీమాతో అన్ని వర్గాలకు దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ట్రయాంగిల్ ఫైట్‌తో కావలి రాజకీయం ఒకసారిగా వేడెక్కడంతో పాటు రోజుకో మలుపు తిరుగుతుంది. రామిరెడ్డిపై వ్యతిరేకత వుందనే కారణంతో అభ్యర్థిని మారుస్తారనే ప్రచారం జరిగింది. కానీ ఆయన్నే వైసీపీ బరిలో నించడంతో పలువురు స్థానిక నేతలు ఆయనకు సహకరించడం లేదన్న టాక్ వినిపిస్తోంది.మరోవైపు టీడీపీలోనూ వర్గ విభేదాలున్నాయి. కావలి టీడీపీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, బీద రవిచంద్ర ఈ సీటును ఆశించి భంగపడ్డారు. ఆ క్రమంలో విష్ణువర్ధన్‌రెడ్డి ఇటీవల జగన్ సమక్షంలో వైసీపీలో చేరడంతో రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అది తనకు ప్లస్ అవుతుందని లెక్కలు వేసుకుంటున్నారు. అలాగే టీడీపీ నుంచి వైసీపీలో వెళ్లి రాజ్యసభ సభ్యత్వం దక్కించుకున్న కావలి మాజీ ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావుకు ఆ నియోజకవర్గంలోని మత్స్యకారులతో మంచి సంబంధాలున్నాయి.ప్రస్తుత ఎన్నికల్లో మరోసారి టీడీపీని ఢీకొన్న పోతున్న ప్రతాప్ కుమార్ రెడ్డి ముచ్చటగా మూడో విజయం పై కన్నేశారు. అయితే ప్రతిపక్షంలో ఉన్న సమయంలో నియోజకవర్గ పరిధిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆయనపై 2019లో వైసీపీకి అధికారం వచ్చాక వ్యతిరేకత పెరిగిందన్న భావన రాజకీయ వర్గాల్లో వ్యక్తం అవుతుంది. నిత్యం ప్రజల్లో ఉంటున్నప్పటికీ కావలి నియోజకవర్గ పరిధిలో చోటు చేసుకున్న వివిధ రాజకీయ ఘటనల నేపథ్యంలో ఎమ్మెల్యే వ్యవహార శైలిపై గతంలో స్థానిక ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన సందర్భాలు ఉన్నాయి. ఇదే విషయాన్ని రాజకీయ విశ్లేషకులు కూడా స్పష్టం చేస్తున్నారు.మాజీ ఏఎంసి చైర్మన్ మన్నెమాల సుకుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి గతంలో రామలక్ష్మణుల్లా కలిసి నడిచారు. ఆ తర్వాత వారిద్దరి మధ్య దూరం పెరిగింది. దాంతో సుకుమారుడు పార్టీ నుంచి సస్పెండ్ అయ్యారు. దానికి ఎమ్మెల్యేనే కారణమని అప్పట్లో సుకుమార్ రెడ్డి బహిరంగంగానే ఆరోపణలు చేశారు. అయితే ప్రస్తుతం వారిద్దరు మధ్య సయోధ్య కుదిర్చి సుకుమార్ రెడ్డిని తిరిగి పార్టీలోకి తీసుకున్నారు. మరిద్దరి రామలక్ష్మణుల బంధం ఎంత వరకు కొనసాగుతుందనేది చర్చనీయాంశంగా మారింది.టీడీపీ అభ్యర్థిగా పోటీలో ఉన్న కావ్య కృష్ణారెడ్డి గతంలో కాంగ్రెస్ నుంచి జలదంకి మండల ఎంపీపీగా పనిచేశారు. తరువాత సొసైటీ అధ్యక్షుడిగా పనిచేసి వైసీపీలో చేరారు. 2023లో టీడీపీలోకి వచ్చి ప్రస్తుతం కావలి అభ్యర్థిత్వం దక్కించుకున్నారు..

# బీజేపీపై జనంలో మౌన వ్యతిరేకత



న్యూఢిల్లీ,లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఎన్ని సీట్లు సాధిస్తుంది? ఇండియా కూటమి ఎన్ని గెల్చుకుంటుంది? అనేది మిలియన్ ప్రశ్నగా మారింది. దేశ రాజధానిలో చర్చోపచర్చలు సాగుతున్నాయి. ఎన్డీఏకు, వారికి మధ్య 50 నుంచి 70 సీట్లకు మించి ఉండదని ఇండియా కూటమి వర్గాలు చెబుతున్నాయి. దీనికి అనేక కారణాలు చూపిస్తున్నారు. 1. దేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలతోపాటు మోదీ వ్యవహార శైలి నచ్చిన అనేక ఇతర వర్గాలవారు మౌనంగా సంఘటితమవుతున్నారు. వారే ఈ ఎన్నికల్లో నిర్ణయాత్మక శక్తిగా మారనున్నారు. 2. 2019తో మోడీ 2024లో హవా అంతగా లేదు. జనంలో ఆయన మీద మోజు తగ్గిపోతోంది. 3. గత లోక్‌సభ ఎన్నికల్లో యూపీ, గుజరాత్, కర్ణాటక, హరియాణా, అస్సాం, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఢిల్లీ తదితర రాష్ట్రాల్లో బీజేపీ అత్యధిక సీట్లు. ఈసారి ఆయా రాష్ట్రాల్లో ఎంతో కొంత నష్టం తప్పదు 4. బీజేపీకి మోదీ ఏకైక నాయకుడిగా మారడంతో రాష్ట్ర, జాతీయస్థాయి అన్ని ఎన్నికల్లోనూ ఆయన మీదే ఆధారపడే పరిస్థితి ఆ పార్టీకి ఉంది. పలు రాష్ట్రాల్లో ఇతర పార్టీల నుంచి నేతలను పెద్దఎత్తున బీజేపీలో చేర్చుకుంటున్నారు. ఇది పార్టీకి వ్యతిరేకంగా మారే అవకాశం ఉంది. 5. ప్రతిపక్ష పార్టీలపై ఓవైపు ఓవైపు అచివేత చర్యలకు పాల్పడుతూ వారినే అవినీతిపరులుగా చిత్రిస్తూ మోదీ చేస్తున్న ప్రచారం పస కోల్పోతోంది. ఇది వికటించే అవకాశాలున్నాయి. ఎన్నికల ఫలితాల అనంతరం ఎన్డీఏకు, ఇండియా కూటమికి మధ్య 50 నుంచి 70 సీట్ల తేడా మాత్రమే ఉంటే.. ఎన్డీఏ కూటమిలో ఉన్న పార్టీలే కాక బీజేడీ, అకాలీదళ్, అన్నాడీఎంకే వంటి తటస్థంగా ఉన్న పార్టీలు కీలక పాత్ర పోషించే అవకాశాలున్నాయని ఇండియా కూటమి భావిస్తోంది. ప్రస్తుతం ఎన్డీఏలో అజిత్ పవార్ ఎన్సీపీ, ఏక్‌నాథ్‌షిండే శివసేన, నితీష్ కుమార్ వ్యతిరేకిని జేడీయూ, చిరాగ్ పాశ్వాన్ నాయకత్వంలోని లోక్‌జనశక్తి, అప్నాదళ్, ఆర్ఎల్డీ, తెలుగుదేశం, జనసేన ఉన్నాయి. ఎన్నికల అనంతరం ఎన్డీఏ కూటమిలోని పార్టీలను చూసి రాజకీయ సమీకర ణల్లో భాగమయ్యే అవకాశాలు లేకపోలేదని ఇండియా కూటమి వర్గాలు తెలిపాయి. మరోవైపు గత ఎన్నికల అవకాశాలతో వివిధ రాష్ట్రాల్లో ఫలితాలు మారే అవకాశం ఉంది. రామమందిర ప్రభావం ఎంత ఉన్నా ఉత్తరప్రదేశ్‌లోని 80 సీట్లలో ఈసారి 15 సీట్లన్నా తమకు దక్కని ఇండియా కూటమి ఆశిస్తోంది. ఆ రాష్ట్రంలో బీసీలు, మైనారిటీలు సంఘటితం కావడం, మాయావతి ప్రభావం దాదాపు తగ్గిపోవడానికి కారణాలుగా చెబుతున్నారు. మహారాష్ట్రలో అజిత్ పవార్, ఏక్‌నాథ్ షిండే బీజేపీతో చేతులు కలిపినాప్రజలు శరద్ పవార్, ఉద్ధవ్ థాక్రేల వైపే సానుకూలంగా ఉన్నారని, ఈసారి తమ కూటమి మొత్తం 48 సీట్లలో సగమైనా సాధిస్తుందని అంచనా వేస్తున్నారు. ఇక పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ పుంజుకుంటున్నా మొత్తం 42 సీట్లలో 20 దాటే అవకాశాలు లేవని హామీ ఇచ్చారు. బీహార్‌లో గత ఎన్నికల్లో ఎన్డీఏ 39 సీట్లు సాధించిందని, తరచూ పార్టీలు మారే నితీష్‌కు విశ్వసనీయత తగ్గిపోవడం, వివిధ సామాజిక వర్గాలు, మైనారిటీలు సంఘటితమై ఇండియా కూటమికి దన్నుగా నిలవడం వల్ల ఎన్డీఏ కుమార్ సంఖ్యాబలంఈసారి 25 సీట్లకు మించి అవకాశాలు లేవని చెబుతున్నారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్‌లలో దాదాపు అన్ని సీట్లు గత ఎన్నికల్లో బీజేపీ గెల్చుకుంది. ఈసారి ఆ రాష్ట్రాల్లో 8 నుంచి 10 సీట్లు కోల్పోయినట్లు తెలుస్తోంది. కర్ణాటకలో గత ఎన్నికల్లో 28 సీట్లలో 25 సీట్లు గెలుచుకున్న ఎన్డీఏ సంఖ్యాబలం ఈసారి 15లోపే పరిమితం అయ్యే అవకాశాలున్నాయి.

తెలంగాణలో నాలుగు కష్టమే

తెలంగాణలో బీజేపీ గతంలో గెలుచుకున్న నాలుగు సీట్లనే నిలబెట్టుకోవడం కష్టమని, తమిళనాడు, కేరళలో ఆ పార్టీకి సీట్లు వచ్చే అవకాశాలు లేవని ఇండియా కూటమి వర్గాలు తెలిపాయి. ఇక ఒడిశాలో గతంలో మాదిరే గరిష్ఠంగా 8 సీట్లకు మించి గెలుచుకోలేదని, అస్సాంలో ఏడు సీట్లు గెలుచుకోలేదని అంటున్నారు. జార?ండ్‌లో 10, ఛత్తీసగఢ్‌లో 8, హర్యానాలో 7, ఉత్తరాఖండ్‌లో మూడు సీట్లు గెలుచుకున్నా బీజేపీకి అధికారం దక్కదని పేర్కొన్నారు. ఢిల్లీలో కేజ్రీవాల్ అరెస్టు కారణంగా వచ్చిన సానుభూతితో ఇండియా కూటమి కనీసం 3 సీట్లను గెల్చుకుంటుందని అంచనా వేస్తున్నారు. మొత్తమ్మీద బీజేపీ చెబుతున్న కూటమిగా సొంతంగా 370 సీట్లు, ఎన్డీఏ 400 సీట్లకుపైగా సీట్లను సాధించే పరిస్థితి లేదని చెబుతున్నారు.

# రబ్బరు చెప్పులతో వచ్చిన హరీశ్ రావుకి వేల కోట్లు ఎలా వచ్చాయ్?

హైదరాబాద్, బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావుపై నిప్పులు చెరిగారు మంత్రి దామోదర రాజనర్సింహ. హరీశ్ రావుకి వేల కోట్ల ఎలా వచ్చాయి? అని ఆయన ప్రశ్నించారు. వంగి వంగి కాళ్ళు మొక్కింది ఎవరు? అని ప్రశ్నించారు. ప్రపంచంలో ఎక్కడా లేని కుంభకోణం ధరణి అని తీవ్ర ఆరోపణలు చేశారు. పటాన్ చెరు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు. రబ్బర్ చెప్పులు వేసుకుని వచ్చిన హరీశ్ రావుకు వేల కోట్ల రూపాయలు ఎలా వచ్చాయో చరిత్ర చెప్పమంటారా? అని మంత్రి అన్నారు.'వంగి వంగి ఎవరు కాళ్ళు పట్టుకున్నారో అప్పుడున్న కలెక్టర్ వెంకట్రామిరెడ్డికి తెలియదా? నీ చరిత్ర చెప్పనా? మల్లన్న సాగర్ ప్రాజెక్టు కట్టినప్పుడు కలెక్టర్ ఎవరు? దానివల్ల ఎంతమంది నిర్వాసితులు భూమిని కోల్పోయారో చెప్పమంటావా? ప్రజావేదిక పెట్టుకుని చెప్పమంటారా? ప్రపంచంలో ఎక్కడా లేని కుంభకోణం ఉందంటే ధరణి మాత్రమే. 7 లక్షల కోట్లు అప్పులు చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమే. ఫోన్ టాపింగ్ గురించి మాట్లాడమంటారా? ఆస్తుల గురించి మాట్లాడమంటారా? 25ఏళ్ల కిందట బీఆర్ఎస్ నేతల పరిస్థితి ఏంటి? ఇప్పుడు వారి ఆస్తుల విలువ ఎంతో తెలుసా? 18న సంగారెడ్డి, పటాన్ చెరువుకు సంబంధించి అందరి చరిత్రను చెబుతా. నాడు 25 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే. కాంగ్రెస్ పార్టీ పోచంపాడును కట్టించింది. ఎందరో త్యాగాలను గుర్తించి



ఆంధ్రాలో నష్టపోతామని తెలిసినా కూడా పార్లమెంటులో బిల్లు పెట్టింది యూపీఏ గవర్నమెంట్. ఆనాడు పార్లమెంటులో రెండు సీట్లున్న టీఆర్ఎస్ తెలంగాణ తేలేదు. కాంగ్రెస్ అధినేత సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చింది. తెలంగాణ వచ్చాక అభివృద్ధి, అద్భుతాలు జరుగుతాయని నమ్మాము. కానీ తొమ్మిదిన్నర ఏళ్లలో మోసానికి, దగాకు గురికావాల్సి వచ్చింది. ప్రజాస్వామ్యంలో ఎంతటి వాడినైనా చరమగీతం పాడే శక్తి ఒక్క ఓటు అనే ఆయుధానికే ఉంది. పేద కుటుంబం నుంచి వచ్చిన నీలం మధును గెలిపించుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉంది" అని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు.

# గతం కన్నా మిన్నగా ధాన్యం కొనుగోళ్లు



హైదరాబాద్, తెలంగాణలో ధాన్యం కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరితో రైతులు నష్టపోతున్నట్లు ప్రతిపక్షాలు చేస్తోన్న ఆరోపణల్లో ఏ మాత్రం నిజం లేదని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను గత ప్రభుత్వం కంటే ఎక్కువ ఏర్పాటు చేశామని తెలిపారు. ధాన్యం కొనుగోలు, రేషన్ సరఫరాల్లో ప్రభుత్వం సమర్థవంతంగా ముందుకువెళ్తోందని చెప్పారు. తెలంగాణ ఏర్పాటు నుంచి ఇప్పటివరకు ఈ ఏడాది తప్ప.. గతంలో ఎప్పుడూ సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరగలేదన్నారు. రైతులు ధాన్యం మద్దతు ధరలకే అమ్ముకోవాలన్నారు. మేం ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం. ఇది మా గ్యారంటీ. గత ఏడాది 7,031 కొనుగోలు కేంద్రాలు ఉంటే.. ఇప్పుడు 7,149 ఏర్పాటుచేస్తున్నాం. ఇప్పటికే 6,919 కేంద్రాలు ప్రారంభించాం. కొన్నిచోట్ల ట్రేడర్లు కనీస మద్దతు ధర కన్నా ఎక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులకు వెంటనే రవాణా చేసేలా ఆదేశాలిచ్చాం. రైతులకు ధాన్యం డబ్బులు సకాలంలో బ్యాంకుల ద్వారా చెల్లించేందుకు చర్యలు తీసుకున్నాం. తెలంగాణ రైతులు ఒక్క గింజ ధాన్యం కూడా కనీస మద్దతు ధరకు తక్కువకు అమ్ముకోవద్దు. వ్యవసాయ ఉత్పత్తులలో లాభనష్టాలను చూడకుండా రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం చూస్తోంది. గత ప్రభుత్వం పౌర సరఫరాల శాఖను అస్తవ్యస్తం చేసింది. ప్రతీ జిల్లాలో రేషన్ బియ్యం రీసైకిలింగ్ మాఫియా తయారైందని ఉత్తమ్ అన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి 272 కంటే ఎక్కువ స్థానాల్లో గెలుస్తుందని, జూన్ 9వ తేదీన ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీ ప్రమాణస్వీకారం చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. తప్పకుండా అన్ని గ్యారంటీలకు కట్టుబడి ఉన్నామని.. అమలు చేస్తామని హామీ ఇచ్చారు. 100 హామీలు ఇచ్చి పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. తాము ఐదు హామీలను ఇచ్చి 70 రోజుల్లో అమలు చేశామని తెలిపారు. సోమవారం నాడు గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ధాన్యం కొనుగోలు, రేషన్ సరఫరాల్లో పూర్తిగా సమర్థవంతంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకెళ్తుందని తెలిపారు. రైతులకు ధాన్యం విషయంలో ప్రభుత్వం అన్యాయం చేస్తుందటూ బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు చేస్తున్న ఆరోపణలేనని అన్నారు. తెలంగాణ ఏర్పాటు నుంచి ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలు ఎప్పుడు సమర్థవంతంగా జరగలేదని చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ధాన్యాన్ని సమర్థవంతంగా కొంటున్నామని.. ప్రతిపక్షాల విమర్శలను పట్టించుకోవద్దని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను 2022-23 ఏప్రిల్ 9వ తేదీన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఏడాది మార్చి 23వ తేదీనే ఈ కేంద్రాలను ప్రారంభించినట్లు వివరించారు. గత ఏడాది 7031 ఉంటే ఇప్పుడు 7149 పెంచామని తెలిపారు. ఇప్పటికే 6919 కేంద్రాలు ప్రారంభించామన్నారు. ఈ సమయానికి గత ఏడాది 335 ధాన్యం కేంద్రాలు మాత్రమే ప్రారంభించారని చెప్పారు. ధాన్యం కొనుగోళ్లలో ప్రతి రైతుకి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వానికి ధాన్యం వేలంలో అదనపు ఆదాయం వస్తుందన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల్లో లాభనష్టాలను చూడకుండా రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం చూస్తుందన్నారు. గత ప్రభుత్వం ఎక్కువ నిల్వ ఉన్న యాసంగి ధాన్యాన్ని కొనుగోలు చేసిందన్నారు. పౌర సరఫరాల శాఖను గత ప్రభుత్వం అస్తవ్యస్తంగా నడిపించిందని మండిపడ్డారు. ప్రతి జిల్లాలో రేషన్ బియ్యం రిసైక్లింగ్ మాఫియాగా తయారైందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇండియా కూటమికి 272 స్థానాలకు పైగా గెలుచు కుంటుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని తెలిపారు. రాహుల్ గాంధీ జూన్ 9వ తేదీన ప్రధాన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని చెప్పారు. తన అనుభవంతో చెబుతున్న ఇండియా కూటమి తప్పకుండా గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ చరిత్రలో 70 రోజుల్లో 5 గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందన్నారు.

# మరాఠా వీరులెవరో..?

న్యూఢిల్లీ,ఐదు దశల సార్వత్రిక ఎన్నికలకు సిద్ధమవుతున్న మహారాష్ట్రలో రెండో అత్యధిక లోక్ సభ స్థానాలు కలిగిన రాష్ట్రం. పెద్దపెద్ద భవంతులతో ఉన్న ముంబాయి నగరం ఒకపక్క, ఆదివాసీ ప్రాంతమైన నాసిక్ మరోపక్క ఉన్న మరాఠా సీమ వైవిధ్యభరితంగా ఉంటుంది. ఇలాంటి రాష్ట్రంలో బిజెపి ఇతర పార్టీల నేతలను కేసులతో భయపెట్టి, ఆయా పార్టీలను చీల్చి రాజకీయ పబ్బం గడుపుతోంది. శివసేన, ఎన్సిపిలో చీలికలతో లోక్‌సభ ఎన్నికల్లో లాభపడాలని బిజెపి చూస్తోంది. చీలికల వల్ల నెకొన్న సానుభూతి, బిజెపిపై ప్రజా వ్యతిరేకత ఎజెండాతో కాంగ్రెస్, ఎన్సిపి, శివసేన కూటమి పని చేస్తోంది.

ఐదేళ్ల మూడు సంకీర్ణాలు ప్రభుత్వాలు

2019 నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో విజయం సాధించిన తరువాత బిజెపితో శివసేన తెగతెంపులు చేసుకుంది. ఇది మహారాష్ట్రలో రాష్ట్రపతి పాలన విధించడానికి దారితీసింది. శివసేన ప్రత్యర్థులైన ఎన్సిపి, కాంగ్రెస్‌లతో చర్చలు జరుపుతుండగా, మాజీ సిఎం దేవేంద్ర ఫడ్నవీస్‌తో పాటు ఎన్సిపి నేత అజిత్ పవార్ 30 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని బిజెపి-ఎన్సిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. మద్దతు లేకపోయేసరికి మూడు రోజుల్లో సంకీర్ణ ప్రభుత్వం కుప్పకూలింది. దీంతో ఎన్సిపి, కాంగ్రెస్ మద్దతుతో శివసేన నేత ఉద్ధవ్ థాక్రే ముఖ్యమంత్రి అయ్యారు. 2019 నుంచి రాష్ట్రంలో మూడుసార్లు అధికారం చేతులు మారింది. శివసేన నేత ఏక్‌నాథ్ షిండే తిరుగుబాటు చేసి, శివసేనను రెండుగా చీల్చి, మహా అఘాడి ప్రభుత్వాన్ని మైనారిటీకి తగ్గించారు. ఏక్‌నాథ్ షిండేను ముఖ్యమంత్రిగా కొనసాగించేందుకు బిజెపి మద్దతిచ్చింది. 2023లో అజిత్ పవార్ బిజెపి-సినసేన (షిండే) ప్రభుత్వంలో చేరడానికి మామ శరద్ పవార్‌తో సంబంధాలు తెంచుకుని, ఎన్సిపిని రెండుగా చీల్చారు. శివసేన, ఎన్సిపి చీలిక గ్రూపులను ఎన్నికల సంఘం (ఐసి) గుర్తించింది, ఎన్సిపి వ్యవస్థాపకుడు శరద్ పవార్ వర్గం తనను తాను ఎన్సిపి అని పిలుచుకుంది. శరద్ పవార్ ఎన్నికలలో 'మ్యాన్ ఊదుతున్న తుర్హా (ట్రంపెట్)' గుర్తును కలిగి ఉంది. అజిత్ పవార్ నిరోధకని దాని ప్రత్యర్థి వర్గం, 'గడియారం' గుర్తును దక్కించుకుంది. ప్రచారంలో శరద్ పవార్ ఫోటో లేదా పేరును ఉపయోగించకూడదని సుప్రీంకోర్టు హెచ్చరించింది. శివసేనలోని ఏక్‌నాథ్ షిండే గ్రూపు విల్లు, బాణం గుర్తును, 'శివసేన' పేరును దక్కించుకుంది. ఉద్ధవ్ థాక్రే తన వర్గాన్ని శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ థాకరే) అని పిలుస్తూ 'మశాల్' (అగ్ని మంట)ను పార్టీ ఎన్నికల గుర్తుగా ఎంపిక చేశారు.

పార్టీలు...సీట్లు

మహాయుతి కూటమిలో బిజెపి, శివసేన (షిండే), నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(అజిత్ పవార్) పార్టీలు ఉన్నాయి. మహా వికాస్ అఘాడి కూటమిలో కాంగ్రెస్, శివసేన (థాక్రే), నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (శరద్ పవార్) ఉన్నాయి. ఈ రెండు ప్రధాన కూటముల మధ్య గట్టి పోటీ ఉంటుంది. సంకీర్ణ సంస్థల మధ్య అంతర్గత విభేదాలు, సర్దుబాట్లు బిజెపి కూటమికి తలనొప్పిగా ఉన్నాయి. మహాయుతి కూటమికి 37 మంది లోక్‌సభ ఎంపీలు ఉండగా, మహా వికాస్ అఘాడీకి ఎనిమిది మంది ఎంపీలు నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఇండియా ఫోరంలో భాగంగా శివసేన (ఉద్ధవ్) 21, కాంగ్రెస్ 17, ఎన్సిపి 10 స్థానాల్లో పోటీకి




అవగాహన కుదిరింది. ఎన్డిఏ కూటమిలో బిజెపి 31, శివసేనకు 13, అజిత్ పవార్ 4 స్థానాల్లో పోటీ చేస్తున్నారు. బిజెపి పాత మిత్రపక్షం %-% రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అథవాలే) ఎన్డిఏ కూటమి కింద ఎటువంటి సీట్లు కేటాయించలేదు. మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఎన్ఎన్ఎస్) చీఫ్ రాజ్ థాక్రే ఎన్డిఏకి మద్దతు ఇచ్చారు.

బారామతిలో ఒకే కుటుంబం మధ్య పోటీ

మహారాష్ట్రలో ఎన్సీపీ కంచుకోటగా ఉన్న బారామతి లోక్‌సభ నియోజకవర్గంపై అందరి దృష్టి పడింది. ఇక్కడ నుంచి ఇండియా ఫోరం కోసం శరద్ పవార్ కుమార్తె, సిట్టింగ్ ఎంపి సుప్రియా సూలే పోటీ చేస్తున్నారు. బిజెపిలో భాగంగా అజిత్ కూటమి పవార్ (ఎన్సిపి) భార్య సునేత్రను బరిలోకి దిగారు. దీనితో బారామతిపై సర్వత్రా చర్చ.

'హింగోలి'లో సిపిఎం పోటీ

మహారాష్ట్రలోని హింగోలి లోక్‌సభ స్థానంలో సిపిఎం పోటీ చేస్తోంది. సిపిఎం తరపున విజరు రామ్‌జీ గభానే పోటీ చేస్తున్నారు. ఆయన పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు. నాందేడ్ జిల్లాకు చెందిన సిఐటియు నాయకుడు. ప్రజా వ్యతిరేక, పాలన' అనుకూల, మతతత్వ, నిరంకుశ బిజెపి, ఆర్ఎస్ఎస్‌పై సిపిఎం ప్రచారం ఎక్కుపెట్టింది. బిజెపిని చిత్తుగా ఓడించాలని, సిపిఎం విజయానికి పిలుపునిచ్చింది. కనీసం ఒక లోక్‌సభ స్థానంలో పోటీ చేయాలంటే దేశంలోని సిపిఎం కమిటీ ఆదేశానుసారం, మహారాష్ట్రలోని పార్టీ హింగోలి లోక్‌సభ స్థానంలో పోటీ చేస్తోందని పొలిట్ బ్యూరో సభ్యులు అశోక్ ధావలే తెలిపారు. రాష్ట్రంలోని మిగిలిన 47 లోక్‌సభ స్థానాల్లో బిజెపి, దాని మిత్రపక్షాల ఓటమికి, మహా వికాస్ అఘాది అభ్యర్థుల గెలుపు కోసం సిపిఎం కృషి చేస్తుందని అన్నారు.

రైతు సమస్యలే ఎజెండా

మహారాష్ట్రలో రైతుల ప్రధాన సమస్యలే. రైతు ఆత్మహత్యల్లో దేశంలోనే మొదటి స్థానంలో మహారాష్ట్ర ఉంది. మరత్వాడా ప్రాంతంలోని నాందేడ్, హింగోలి, విదర్భ, నాసిక్ జిల్లాల్లో పంటలకు గిట్టుబాటు ధర, విద్యుత్‌తో పాటు అనేక సమస్యలపై పెద్ద ఎత్తున రైతులు ఉద్యమించారు. 'మహా' రైతుల ఉద్యమం దేశాన్నే ఆకర్షించింది. ఆదివాసీ హక్కులు, నిరుద్యోగం, ధరల పెరుగుదల ప్రధాన సమస్యలు ఎన్నికల్లో చర్చకు రాబోతున్నాయి. మహారాష్ట్రలో ఐదు దశల్లో ఎన్నికలు జరుగుతున్నాయి.

# చంద్రబాబు అండ్ కో కుట్రలు

విజయవాడ,ఎన్నికల సంగ్రామంలో తనపై చంద్రబాబు, బీజేపీ, దత్తపుత్రుడు దాడి చేస్తున్నారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. అర్జునుడిపై ఒక బాణం వేసినంత మాత్రాన.. కురుక్షేత్రంలో కౌరవులు నెగ్గినట్లు కాదని అన్నారు. వైఎస్ జగన్‌పై ఒకరాయి వేసినంత మాత్రన.. మన పేదల ప్రభుత్వం గెలుపును ఎవరూ ఆపలేరని స్పష్టం చేశారు. ఈ స్థాయికి వారు దిగజారారు అంటే మనం విజయానికి అంత చేరువగా ఉన్నామని అర్థమన్నారు. వీళ్ల కుట్రలకు మీ బిడ్డ అదరడు, బెదరడని..ఇలాంటి దాడులతో తన సంకల్పం చెదరదని తెలిపారు. వైఎస్సార్‌సీపీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర కృష్ణా జిల్లాలో సాగుతోంది. గుడివాడ సమీపంలో నాగవరప్పాడు వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం జగన్ మాట్లాడుతూ.. గుడివాడలో మహా సముద్రం కనిపిస్తుందన్నారు. మే 13న జరగబోతున్న ఎన్నికల మహా సంగ్రామంలో మంచి వైపు నిలబడిన ప్రజల సముద్రం ఇదని తెలిపారు. ఇంటింటి అభివృద్ధి కోసం 130సార్లు బటన్ నొక్కామన్న సీఎం జగన్..2 లక్షల 70 వేల కోట్ల రూపాయలను నేరుగా ప్రజల ఖాతాల్లో వేశామని తెలిపారు. పేదల భవిష్యతు కోసం, పథకాల కొనసాగింపు కోసం పెత్తందారులతో యుద్ధానికి మీరంతా సిద్ధమా? అని ప్రశ్నించారు. ఒక్క జగన్‌పై ఎంతమంది దాడి చేస్తున్నారో మీరు చూస్తున్నారని అన్నారు. అబద్ధాలు, కుట్రలు, మోసాలతో ప్రతిపక్ష నేతలంతా ఒక్కటయ్యారు. నా నుదుటి మీద వారు చేసిన గాయం. నా సంకల్పాన్ని మరింత పెంచింది. ఆ దేవుడు నాస్క్రిప్ట్ పెద్దగా రాశారు. పేదలకు ఏ మంచీ చేయొద్దన్నది కూటమి నాయకుడు చంద్రబాబు ఫిలాసఫీ. స్కూల్స్‌లో ఇంగ్లీష్ మీడియారైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వొదన్ని చంద్రబాబు అన్నారు. కిలో బియ్యం 2 రూ ఇవ్వొద్దని ఎన్టీఆర్‌ను గద్దె దింపింది చంద్రబాబే. స్కూల్స్‌లో ఇంగ్లీష్ మీడియం వద్దంటూ ప్రభుత్వ బడులను పాడుబెట్టింది చంద్రబాబే ఎస్సీలను, బీసీలను అవహేళన చేసింది చంద్రబాబే. విడగొట్టిన రాష్ట్రానికి ప్రత్యేక హోదా వద్దని అన్నది చంద్రబాబే. ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి. అతనిపై చెప్పులు వేయించింది చంద్రబాబే అంటూ విమర్శలు గుప్పించారు. ప్రతీగ్రామంలో జగన్ మార్క్ కనిపిస్తుంది. దోచుకోవడం, దోచుకున్నది దాడుకోవడం ఇదీ చంద్రబాబుకు తెలిసిన నీతి. చంద్రబాబును నమ్మడం అంటే పులి నోట్లో తల పెట్టడమే. దేశంలోనే ఎక్కడా లేని విధంగా అవ్వాతాతలకు 3 వేల పెన్షన్ ఇస్తున్నాం. ఇంటి వద్దకే రేషన్ , 600 రకాల సేవలు ఇస్తున్నాం.లంచాలు, వివక్ష లేకుండా



అందిస్తున్నాం. విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం. ప్రతీగ్రామంలో మనం ఏర్పాటు చేసిన 7 వ్యవస్థలు కనిపిస్తాయి. చంద్రబాబు జన్మభూమి కమిటీల పేరుతో గ్రామాలను దోచుకున్నారు. చంద్రబాబు మార్కు అంటే పచ్చ పాముల కాటు. 58 నెలల్లో అనేక రంగాల్లో విప్లవాలు తీసుకొచ్చాం అని వివరించారు. నాడు-నేడు ద్వారా వైద్య రంగంలో అనేక మార్పులు తీసుకొచ్చాం. 17 కొత్త మెడికల్ కాలేజీలు నిర్మాణంలో ఉన్నాయి. ఆరోగ్యశ్రీ కార్డుతో 25 లక్షల మేర ఉచిత వైద్య సౌకర్యం కల్పిస్తున్నాం. ఆపరేషన్ అయ్యాక విశ్రాంతి సమయంలోనూ ఆదుకుంటున్నాం. ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మీడియాన్ని తీసుకొచ్చాం. 35 లక్షల ఎకరాలకు శాశ్వత భూ హక్కులు కల్పించాం. మనం చేసిన మార్పులతో పెత్తందార్ల కడుపు మండుతోందని దుయ్యబట్టారు.

## పసుపు ధరలు పెరుగడంతో రైతుల ఆనందం

నిజామాబాద్,పసుపు రైతులకు మంచి రోజులు వచ్చాయి. నిజామాబాద్ మార్కెట్‌లో రికార్డు స్థాయిలో పసుపు ధర పలికింది. క్వింటాల్ పసుపు ధర రూ.20 వేలు దాటింది. గురువారం రైతు మల్లయ్య క్వింటాల్ పసుపును రూ.20,150కు అమ్మాడు. దాదాపు 13 ఏళ్ళ తర్వాత పసుపు ధర రూ.16వేల దాటింది. 2011లో ఆల్ టైం రికార్డు ధర రూ.16,166 కాగా.. ఈరోజు ఆ దాన్ని బ్రేక్ చేస్తూ క్వింటాల్ పసుపు రూ.20వేలు పలికింది. కాగా.. ఈసీజన్‌లో పసుపు ధర రూ.20వేలు దాటుతోందంటూ గత కొన్నాళ్లుగా బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ చెబుతున్న మాట ఈరోజు నిజమైంది. పసుపు ధర భారీగా పలకడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అరుణవి గద్వాల బంగ్లా రాజకీయాలు



నారాయణపేట,గద్వాల బంగ్లా రాజకీయాలు చేసే దొరసాని డీకే అరుణ అని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణపై మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి విమర్శలు గుప్పించారు. బీసీలను ఎదగనివ్వకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. ముదిరాజ్, యాదవ, కుర్మలకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ ఇస్తే వారిని ఓడించేందుకు ప్లాన్ చేశారని ఆరోపించారు. నారాయణపేటలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జనజాతర సభలో వంశీచంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూటకో పార్టీ మార్చే అవకాశవాద దొరసాని అని విమర్శించారు. నారయణపేటకు వచ్చిన సైనిక్ స్కూల్ వెళ్తుంటే స్పందించలేదన్ని ÷ర్ అయ్యారు. పదవుల మీద ఉన్న ప్రేమ ప్రజల మీద లేదని చెప్పారు. కొడంగల్ నారయణపేట నియోజకవర్గాలు రెండూ రేవంత్ రెడ్డి కళ్లు లాంటివని అన్నారు. రూ.5 వేల కోట్లతో కొడంగల్ లో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. జీవో 69 తెచ్చి రూ. 2 వేల కోట్ల పనులకు శంకుస్థాపన చేశారని తెలిపారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com